జీవనోపాధులు

... భవితవ్యం

జులై 2016

# నైపుణ్యాభివృద్ధి



పోర్ట్‌ఫోలియో 25 ! - 7

*సహకార సంఘాల దినోత్సవ శుభాకాంక్షలు! జనాభా దినోత్సవ శుభాకాంక్షలు!*

*అంతర్జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు!*

*విముక్తి కొరకు ఆనందమయ అభ్యాసం, గురుపూర్ణిమ శుభాకాంక్షలు!*

*కలిసి ఉందాం! సమిష్టిగా ఏర్పడదాం!*

నేపథ్యం ఏదైనా, విజ్ఞానం, నైపుణ్యాలు, వనరులు – మూడింటిలో మెరుగుదల వల్ల ప్రజల జీవితాలు, జీవనోపాధులు, మరీ ప్రత్యేకించి యువత జీవితాలు మెరుగుపడతాయి. సిద్ధాంతపరంగా ఈ మూడింటిలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ వాటిపై పని చేస్తే పేదల జీవితాలు, జీవనోపాధుల్లో మార్పులు తీసుకురావచ్చు. అయితే వాస్తవంలో, మనం ఆ మూడింటి మీద పని చేయాల్సి ఉంటుంది. మనం 'నైపుణ్యాల'ను అందిస్తామని చెబుతున్నామంటే, మనం ఆ మూడింటినీ మెరుగుపరుస్తామని చెబుతున్నాం. ఒక వ్యక్తి ప్రస్తుత జీవనోపాధులను మెరుగుపరచుకోవడానికి నైపుణ్యాలను అందించవచ్చు, తద్వారా అతను మరో కొత్త పనిని చేపట్టే అవకాశం ఉంది. ఈ కొత్త పని ఏదైనా యజమాని వద్ద ఉద్యోగం కావచ్చు; లేదా తాను సొంతంగా కానీ, కుటుంబంగా కానీ లేదా ఒక బృందంగా చేపట్టే ఒక చిన్న పరిశ్రమ కావచ్చు; లేదా ఒక నైపుణ్యం కలిగిన కార్మికుడిగా ఏదైనా పనిని చేపట్టవచ్చు; సేవాదారుడిగా కావచ్చు లేదా రోజువారీ కూలీ కావచ్చు.

ఇలా నైపుణ్యాభివృద్ధి వల్ల ఉపాధికి ఊతం లభిస్తుంది – అది రోజువారీ కూలీ కావచ్చు, సేవలు కావచ్చు, స్వయం ఉపాధి కావచ్చు. ఈ నైపుణ్యాలలో సాంకేతిక నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, లేదా వ్యక్తిత్వ వికాసం లేదా కస్టమర్ సర్వీస్ నైపుణ్యాలు కావచ్చు. ప్రభుత్వం ఈ రంగానికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోంది. కౌన్సెలింగ్, మార్కెట్ కలిగిన నైపుణ్యాలు, మెటా స్కిల్స్, నాణ్యత, సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్, ప్లేస్‌మెంట్ అనంతర సహకారం మొద. చాలా మెరుగుపడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'నైపుణ్యాభివృద్ధి'ని లోతుగా పరిశీలించింది.

దయచేసి ఎడ్వర్డ్ హాలీ రచించిన 'బియాండ్ కల్చర్' అన్న పుస్తకాన్ని చదవండి.

అనుబంధంలో బృహత్ ప్రయత్నం కింద 'BAIF – పశుగణాభివృద్ధి'; క్షేత్రం కింద – 'వింధ్య పర్వత శ్రేణి'; జీవనోపాధుల నిర్వహణ నోట్స్ కింద కమ్యూనిటీ క్యాడర్‌ను ఇవ్వడం జరిగింది.

ఎప్పటిలాగే ఈ–లింక్స్‌లో VCA – 'డైరీ VCA, పంచలింగాల, ఏపీ'; ఉపరంగం –చత్తీస్‌గఢ్‌లో వెదురు ఉపరంగం పరిశీలన'; ఈ–బుక్ – 'బియాండ్ కల్చర్'; వీ–బుక్ 'రీసైక్లింగ్ ఆఫ్ క్లోత్స్ అండ్ ఉలెన్ బై హాండ్లూమ్ వీవింగ్' ను ఇవ్వడం జరిగింది.

ఈ సంచికను చదవడం మీకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వసిస్తూ...

మీ 'జీవనోపాధులు' బృందం

**ప్రపంచ యువజన నివేదిక, ప్రపంచ వ్యాప్తంగా 73 మిలియన్లకు పైగా యువత నిరుద్యోగ ప్రభావాన్ని ఎదుర్కొంటుందని, అభివృద్ధి చెందుతున్న కొన్ని దేశాలలో 50% కంటే ఎక్కువ నిరుద్యోగం రేటు ఉందని సూచించింది.**

(మూలం: UN డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ ఎఫైర్స్)



**వ్యక్తులు తమ స్వంత పొరపాట్ల విషయంలో ఎలా వ్యవహరిస్తారన్నది, ఇతరులకు స్ఫూర్తినిస్తుంది.**

**ఈ నెల జీవనోపాధులు, అనుబంధాలు మరియు ఈ–కోర్సు**



జీవనోపాధులు ... భవితవ్యం

ఎడిటర్ ఇన్ చీఫ్ : జి. మురళీధర్
సీనియర్ ఎడిటర్ : టి. వెంకటేశ్వర్లు
వర్కింగ్ ఎడిటర్ : యస్.లక్ష్మణ్
సంపాదక సాహచర్యం : వి. అరవింద్
: కె. ఛాయా దేవి
: కె. రమేష్

**మాతో/మాదారిలో**

| | |
|---|---|
| ఎ. ఉమ | వి. మురళీధర్ |
| జి. జానకి | టి. నిర్మల |
| జి. దయానంద్ | సి. రమేష్ |
| వి. దీప్తి | ఎం. రవికృష్ణ |
| కె. భారతి | జి. రవిందర్ |
| బి. మధుసూదన్ | ఎం. లావణ్య |
| పి. మధుసూదన్ | ఎ. వెంకట రమణ |
| కె. మంజుల | కె. శ్రీదేవి |
| కె. కృష్ణ చైతన్య | ఎం. సుగుణశ్రీ |

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ALPL)**

**సహకారంతో**

Contact:
Mobile: 9885499297
web: www.aksharakriti.org,
www.livelihoods.net.in
e-mail: akshara@aksharakriti.org,
jeevanopadhulu@gmail.com

**చిరునామా**
C/o. Akshara Network
for Development Support Services
HIG - II, B-12, F - 1, APHB కాలనీ
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ – 500 044

## ఈ సంచికలో...

**ప్రత్యేకం**

**ఫోకస్: నైపుణ్యాభివృద్ధి** 11

సందర్భం – బోనస్ చెల్లింపు (సవరణ) చట్టం, 2015 20

నెలనెలా..

సంపాదకీయం 2

స్పందన మరియు న్యూస్ 4

జాతీయ వార్తలు 5

క్షేత్రం – **పుదుచ్చేరి** 6

సుక్షేత్రం – **కొండారెడ్లు**

మథనం – **పోర్ట్‌ఫోలియో 25 !** 7

సంభాషణ – **ఆమ్‌ఆద్మీ, నిస్సహాయులు, కమ్యూనిటీ లీడర్, క్షేత్రస్థాయి కార్యకర్త** 8

అభివృద్ధి కార్యకర్త సంభాషణ 10

జీవన తంత్రం – **నిదానమే ప్రదానం...** 21

పుస్తకాలు – క్లాసిక్ పుస్తకం : **బియాండ్ కల్చర్** 22

లేటెస్ట్ పుస్తకం : **డిజైన్ ఫర్ హౌ పీపుల్ లెర్న్**

లేటెస్ట్ పుస్తకం : **ది లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ బుక్**

'యోగక్షేమం 23

**ఈ-వనరులు:** 22
**విలువ గొలుసు విశ్లేషణ** : డైరీ (పంచలింగాల, ఆంధ్రప్రదేశ్)
**ఉపరంగం** : బ్యాంబు సబ్‌సెక్టర్ స్టడీ ఇన్ ఛత్తీస్‌ఘడ్
**పుస్తకం** : బియాండ్ కల్చర్
**వీడియో** : రీసైక్లింగ్ ఆఫ్ క్లాత్స్ అండ్ ఉలెన్ బై హాండ్లూమ్ వీవింగ్

బృహత్ ప్రయత్నం : **బైఫ్ – పశుగణాభివృద్ధి**
క్షేత్రం : **వింధ్య పర్వత శ్రేణి**
లైవ్లీహుడ్ మేనేజ్‌మెంట్ నోట్స్ : **కమ్యూనిటీ క్యాడర్**

**ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 318 – 336**

గమనిక: ఇందులో ప్రచురించిన రచనల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి. వాటిని పత్రిక అభిప్రాయాలుగా భావించకూడదు.

# స్పందన




జూన్ జీవనోపాధుల పత్రికలో 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' అనే ప్రత్యేక సంచిక చాలా బాగుంది. మీ బృందానికి ధన్యవాదములు.

ఎస్. గంగాధర్ గౌడ్
హైదరాబాద్



'మహాత్మా గాంధీ ప్రవాసీ సురక్ష యోజన (MGPSY)' భారత వలస కార్మికులందరికి విదేశాలలో సామాజిక భద్రతను కల్పించగలదా?

## ➤➤ న్యూస్ ➤➤

### ✠ గిరిజన రైతులకు రాయితీపై ట్రాక్టర్లు:

ఆధునిక వ్యవసాయం చేసేందుకు ప్రోత్సహించేందుకు వీలుగా గిరిజన రైతులకు రాయితీపై ట్రాక్టర్లను అందజేయనున్నట్లు తెలంగాణ గిరిజనాభివృద్ధిశాఖ మంత్రి అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 95 శాతం రాయితీతో 215 మంది గిరిజన రైతులకు ట్రాక్టర్లు అందజేయనున్నట్లు చెప్పారు. నాణ్యమైన విత్తనాలు ఇక్రిశాట్‌లో కొనుగోలు చేసి రైతులకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. 51 మంది గిరిజన నిరుద్యోగులకు ఓనర్ కం డ్రైవర్ పథకంలో భాగంగా రాయితీపై వాహనాలు అందించనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 177 గిరిజన సహకార సంస్థ విక్రయ కేంద్రాలకు నూతన భవనాలను ఏర్పాటు చేస్తామన్నారు.

### ✠ చేనేత రంగానికి ప్రత్యేక విధానాల రూపకల్పన:

చేనేత, జౌళి రంగాలకు ప్రత్యేక విధానాలను ప్రకటించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. విధానాల రూపకల్పన కోసం పరిశ్రమ ప్రతినిధులు, చేనేత సంఘాల ప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఐటీ మరియు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సమావేశం నిర్వహించారు. విధాన రూపకల్పనకు సంబంధించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ఐటీ, పరిశ్రమ విధానాల తరహాలోనే అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని మంత్రి అన్నారు. ఈ విధానాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించే, ప్రభుత్వానికి ఆదాయమిచ్చే కీలక రంగంగా చేనేత, జౌళి రంగాలను పరిగణిస్తున్నట్లు చెప్పారు.

### ✠ 5,200 పాఠశాలల్లో డిజిటలైజేషన్:

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యా విధానాన్ని (డిజిటలైజేషన్) అమలు చేయడంపై తెలంగాణ పాఠశాల విద్యాశాఖ దృష్టి సారించింది. ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు(KGBVs), మోడల్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాలు మొత్తం కలిపి 5,200 పాఠశాలలో డిజిటల్ పాఠాలను అందుబాటులోకి తీసుకరావాలని భావిస్తున్నది. ఇందుకుగాను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిజిటలైజేషన్ సాధ్యాసాధ్యాలపై అధికారుల నుంచి నివేదిక కోరింది. విద్యార్థుల నమోదు వివరాలు సేకరించి అనంతరం హేతుబద్ధీకరణపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు.

### ✠ అపరాలు, నూనె గింజలకే మొగ్గు:

సకాలంలో వర్షం, సాగునీటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరోసాతో ఈ ఏడాది భారీగా సాగుకు సిద్ధమయ్యారు రైతులు. అయితే అపరాలు, నూనె గింజల సేద్యానికే వారు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. వీటికి మార్కెట్‌లో అధిక ధర ఉండటంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పించడంలో ఖరీఫ్‌లో వీటి సాగు బాగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జులైలో 15.90 లక్షల హెక్టార్లలో విత్తులు వేయగా, వీటిలో 12.50 లక్షల హెక్టార్లలో అపరాలు, నూనె గింజలవి ఉన్నాయి.

### ✠ 5306 కోట్లతో పట్టణాల్లో సదుపాయాలు:

పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ (IL&FS)తో కలిసి ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (APUIAML) అనే జాయింట్ వెంచర్ కంపెనీని ప్రారంభించింది. రూ. 5306 కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యకలాపాలకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణాల్లో మొత్తం 5 ప్రాజెక్టుల అమలు కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు.

(మూలం: ఈనాడు, నమస్తే తెలంగాణ) ✸

# జాతీయ వార్తలు

**✠ ఖరీఫ్ సాగు పుంజుకుంది:**

దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవటంతో వరితో పాటు ఖరీఫ్ పంటల సాగు పుంజుకుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి తెలిపారు. జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో వర్షపాతం బాగుంటుందని అంచనా వేస్తున్నందున ఇది మరింత మెరుగుపడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే కొద్దిరోజుల్లో వరి, పప్పులు, నూనెగింజలతో పాటు పత్తిసాగు కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ సారి సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదు కాగలదని వాతావరణ విభాగం అంచనా వేసింది. 2016-17లో రికార్డు స్థాయిలో 27.01 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**✠ పేదరికాన్ని నిర్వచించనున్న కేంద్రం:**

పేదరికాన్ని నిర్వచనం ఇచ్చేందుకు కేంద్రంలోని ఎన్డీయే సర్కారు సంసిద్ధమవుతోంది. దీని కోసం ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యూపీఏ-2 పాలన ముగిసే ముందు పేదరికానికి ఇచ్చిన నిర్వచనం అత్యంత వివాదాస్పదమయింది. ఎన్డీయే ప్రభుత్వం గత రెండేళ్ళుగా ఈ అంశం జోలికి వెళ్ళలేదు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఎంత మేరకు ప్రభావం చూపిస్తున్నాయో అంచనా వేయాల్సిందిగా నీతి ఆయోగ్‌ను కేంద్రం కోరింది. ఈ పనిని చేపట్టే ముందు అసలు పేదరికమంటే ఏమిటో నిర్వహించాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ లేవనెత్తింది. పేదలను గుర్తించడమో, ప్రభుత్వ పథకాల కింద నిధుల్ని కేటాయించడమో కాకుండా కేవలం పేదరికాన్ని నిర్వహించడమే తమ ఉద్దేశ్యమని నీతి ఆయోగ్ అధికారి తెలిపారు. కొత్తగా ఏర్పాటు కాబోతున్న కమిటీ ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా తమ నివేదికను సమర్పిస్తుంది.

**✠ ప్రధాన జలాశయాల్లో పెరిగిన నీటిమట్టం:**

దేశవ్యాప్తంగా ఉన్న 91 ప్రధాన జలాశయాల్లో నీటి మట్టాలు పెరిగాయి. వీటిలో మొత్తం నీటి నిల్వలు గతంలో 15 శాతం ఉండగా, అది 18 శాతానికి పెరిగింది. ఈ జలాశయాల్లో 28.208 బిలియన్ క్యూబెక్ మీటర్ల (BCM) నీటి నిల్వలు ఉన్నట్లు కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**✠ ధర తగ్గించకపోతే సబ్సిడీ కోత - ఎరువుల కంపెనీలకు కేంద్రం హెచ్చరిక:**

యూరియా కాకుండా ఇతర ఎరువుల ధరలు టన్నుకు రూ.5000 వరకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలను కోరింది. అలా తగ్గించకపోతే ఆ మేరకు వాటికి ఇస్తున్న సబ్సిడీలో కోత పెడతామని ప్రకటించింది. డీఏపీ, పొటాష్, ఎన్‌పీకేల తదితర ఎరువుల ధరలపై నియంత్రణ ఎత్తివేశారు. వాటి ధరలను ఉత్పత్తిదారే నిర్ణయించుకోవాలి. కేంద్రం వాటికి నిర్ణీత మొత్తం సబ్సిడీ కింద ఇస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ముడిసరుకు ధరలు తగ్గిపోయాయి. ఆ మేరకు ఎరువుల ధరలు తగ్గించాలని నెల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు ఎరువుల కంపెనీలను కోరింది. ప్రభుత్వ కంపెనీలు డీఏపీపై రూ.2500, పొటాష్‌పై రూ.5000, కాంప్లెక్స్ ఎరువుల ధరలు రూ.1000 చొప్పున టన్నుపై తగ్గించాయి. ప్రైవేటు కంపెనీలు తగ్గించలేదు. దాదాపు 50 లక్షల టన్నుల పాత సరుకు ఉందని, అవి అమ్ముడయ్యే వరకు పాత ధరను కొనసాగిస్తామని చెబుతున్నాయి. కాంప్లెక్స్ ఎరువుల్లో ప్రభుత్వరంగ సంస్థల వాటా కేవలం పది శాతం మాత్రమే.

**✠ కిరోసిన్ ధర స్వల్ప పెంపు:**

రాయితీ భారాన్ని తగిలించుకునేందుకు వీలుగా లీటరు కిరోసిన్‌పై నెలకు పావలా చొప్పున 10 నెలల పాటు పెంచుకునేందుకు చమురు సంస్థలకు ప్రభుత్వం అనుమతించింది. ఈ నెల 1న 25 పైసలు చొప్పున పెంచారు. ప్రజాపంపిణీ పథకం ద్వారా పాత ధరకే సరఫరా చేస్తున్నారు. డీజిల్‌పై రాయితీ పూర్తిగా ఎత్తివేయడానికి నెలకు అర్ధరూపాయి చొప్పున గతంలో పెంచారు. రాయితీ కిరోసిన్ ధర ఢిల్లీలో లీటరు రూ.14.96కాగా రాయితీ లేని రకం లీటరు రకం రూ.52.82 రాయితీ రూపేణా 2016-17లో ప్రభుత్వం రూ.9,000-12,500 కోట్ల మేర భరించనుందని అంచనా.

**✠ 15 నైపుణ్య కేంద్రాలను ప్రారంభించిన కేంద్రం:**

విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందేలా యువతకు నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంతో 15 అంతర్జాతీయ నైపుణ్య కేంద్రాలను (IISC) కేంద్రం ప్రారంభించింది. ఉత్తర ప్రదేశ్‌లో ఆరు, కేరళలో రెండు, ఝార్ఖండ్, బిహార్, ఆంధ్రప్రదేశ్/తెలంగాణ, పశ్చిమ బంగ, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్‌ల్లో ఒక్కొక్కటి చొప్పున వీటిని ప్రవేశపెట్టినట్లు నైపుణ్యాభివృద్ధి, వ్యాపార వ్యవహారాలశాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశవ్యాప్తంగా 50 IISCలను దశలవారీగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (NSDC) ద్వారా IISCలు ఏర్పాటవుతాయి. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (PMKVY), ప్రవాసి కౌశల్ వికాస్ యోజన (PKVY)లను అమలు చేస్తూ విదేశాల్లో ఉపాధి పొందేలా యువతకు ఈ కేంద్రాలు శిక్షణనిస్తాయి.

**✠ అటల్ పింఛను యోజనకు రూ. 100 కోట్లు విడుదల:**

అటల్ పింఛను యోజన (APY) పథకం కింద 2015-16కుగాను కేంద్ర ప్రభుత్వం తనవంతు తోడ్పాటుగా రూ.99.57 కోట్లు విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి APYలో నమోదు చేసుకున్న వ్యక్తులకు ఈ నిధుల నుంచి సహాయం అందుతుంది. 16.96 లక్షల మంది ఖాతాదారులు ప్రస్తుతం సహకారానికి అర్హులని ఆర్థికశాఖ వెల్లడించింది.

**✠ ఏడాది చివరినాటికి DBT-ఆధార్ 100% అనుసంధానం:**

ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) కింద జరిగే చెల్లింపులన్నింటినీ ఆధార్‌తో అనుసంధానించే పనిని ఈ ఏడాది చివరి నాటికి 100% పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అన్ని రకాల రాయితీలు, సంక్షేమ పథకాలను 31.03.2017 నాటికి DBT కిందికి తీసుకరావాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ నిధులు, రాయితీలు దుర్వినియోగం కాకుండా చూడటానికి DBTని 01.01.2013 నుంచి అమల్లోకి తీసుకువచ్చారు. ఎనిమిది మంత్రిత్వశాఖలకు చెందిన 24 పథకాలను మొదట వర్తింపజేశారు. క్రమేణా 17 శాఖలకు చెందిన 74 పథకాలను దీనిని విస్తరించారు. ఇంతవరకు 30 కోట్ల మంది లబ్ధిదారులకు రూ.1.2 లక్షల కోట్లను ఈ విధానంలో బదలాయించారు. ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నింటిలో DBT విభాగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**✠ పని మనుషులకు ఆరోగ్య బీమా రక్షణ:**

ఇళ్ళల్లో పనిచేసే వారి కోసం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని కేంద్రం ప్రారంభించనుంది. తొలుత హైదరాబాద్, ఢిల్లీలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తారు. కేంద్ర కార్మికశాఖ మంత్రి ఈ పథకాన్ని ఆగస్టులో ప్రారంభించనున్నారు.

(మూలం: ఈనాడు) ✷

## పుదుచ్చేరి



పుదుచ్చేరి భారతదేశంలోని ఒక కేంద్రపాలిత ప్రాంతం. దీనిని గతంలో పాండిచ్చేరి అని పిలిచేవారు. ఇది దక్షిణ భారతదేశంలోని ఒకప్పటి ఫ్రెంచ్ వర్తకస్థావర కేంద్రం. ఇది 4 వేర్వేరు జిల్లాలుగా ఉండి వివిధ రాష్ట్రాలలో, రెండు సముద్రాలకు దగ్గరలో ఉంది. ఆ జిల్లాలు వరుసగా పుదుచ్చేరి, కరైకల్, మహి మరియు యానాం. పుదుచ్చేరి, కరైకల్ జిల్లాలు తమిళనాడు రాష్ట్రంలో బంగాళఖాతానికి సమీపంలో, యానాం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బంగాళఖాతానికి సమీపంలో మరియు మహి జిల్లా కేరళ రాష్ట్రంలో అరేబియా సముద్రానికి సమీపంలో ఉన్నాయి.

పుదుచ్చేరి 3వ అత్యధిక జనసాంద్రతతో కూడినది. అదేవిధంగా అధిక జనాభాతో కూడిన 29 రాష్ట్రం. ఇది 2013-14కు గాను 10.69% స్థూల రాష్ట్ర ఉత్పత్తి(జి.ఎస్.డి.పి)లో దేశంలోని అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలలో అగ్రస్థానంగా ఉంది. పుదుచ్చేరి 492 చదరపు కి॥మీ.ల విస్తీర్ణంతో విస్తరించి ఉంది. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం దీని జనాభా12,44,644. ఇట్టి జనాభాలో 87% హిందువులు, 6.2% క్రిస్టియన్లు మరియు 6% ముస్లింలు ఉన్నారు. అక్షరాస్యత రేటు 85.8%గా ఉంది. పుదుచ్చేరిలో వివిధ రాష్ట్రాల భాషలు వాడుకలో ఉన్నాయి. అవి- తమిళం, తెలుగు, మలయాళం మొ.వి. 'పాండిచ్చేరి అధికార భాషా చట్టం - 1965' ప్రకారం ఫ్రెంచ్ భాషా అధికార హోదాను కోల్పోయింది.

పుదుచ్చేరి ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం, చేపల పరిశ్రమ మరియు పర్యాటక రంగంపై ఆధారపడి ఉంది. ఇక్కడ ప్రజలకు వ్యవసాయం మరియు దాని అనుబంధవృత్తులు ఎక్కువగా జీవనోపాధులను కల్పిస్తున్నాయి. వీరు వరి, పప్పుధాన్యాలు, చెరుకు, కొబ్బరితోట మరియు పత్తిని విస్తారంగా పండిస్తున్నారు. ఇక్కడి స్థానిక ప్రజలు వ్యవసాయంతో పాటు చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేస్తూ జీవనోపాధులను పొందుతున్నారు.

ఈ కేంద్రపాలిత ప్రాంతంలోని 4 జిల్లాలు సముద్రతీరానికి దగ్గరగా ఉండటంతో చేపల వేట అధికంగా ఉంది. ఇట్టి చేపల వేట సముద్రతీర ప్రాంతంలోని ప్రదేశాలలో, ఇన్‌లాండ్ వాటర్, ఉప్పునీటికయ్యలు, చెరువులు, కుంటలలో అధికంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో 27 గ్రామాలు తీర ప్రాంతంలో ఉన్నవి, అందులో 23 గ్రామాలు ఇన్‌లాండ్ ఫిషింగ్‌పై ఆధారపడి ఉన్నాయి. ఈ చేపల పరిశ్రమపై 65,000 మత్స్యకారులు ఆధారపడగా వారిలో 13000 మంది నిత్యం చేపలవేటలో చురుకుగా పాల్గొంటారు.

పర్యాటకరంగం కూడా పుదుచ్చేరికి ప్రధాన ఆర్థిక వనరుగా ఉంది. ముఖ్యంగా ఈ ప్రాంతం గతంలో ఫ్రెంచ్‌వారి వర్తకస్థావరంగా ఉండటంతో ఇక్కడ ఫ్రెంచ్‌వారి కట్టడాలు, స్మారక చిహ్నాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక అరవిందో ఆశ్రమం, స్పాలు, వినోద పార్కులు, హోటళ్ళు, రిసార్టు కేంద్రాలు, ఆరోవిల్లే పట్టణ కేంద్రం వంటివి పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. తద్వారా స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక జీవనోపాధులు పొందుతున్నారు.

అంతేగాకుండా ఈ కేంద్రపాలిత ప్రాంతంలో 5500 చిన్నతరహా పరిశ్రమలు స్థానికంగా ఉండే వారికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ముఖ్యంగా ఇక్కడ రసాయన పరిశ్రమలు, వస్త్ర పరిశ్రమలు, లోహ-ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ రవాణా సౌకర్యం పరిశ్రమల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇట్టి కేంద్రపాలిత ప్రాంతం సముద్రతీర ప్రాంతంతో, ఎకో-టూరిజంతో పర్యాటకులను ఆకర్షిస్తూ స్థానిక ప్రజలకు సుస్థిర అభివృద్ధిని కల్పిస్తున్నాయి. ✸



## కొండారెడ్లు



కొండారెడ్లు అను ఆదిమ గిరిజనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో నివసిస్తున్నారు. ఈ కొండారెడ్లు గోదావరి నదీతీరాన గల పాపికొండల శ్రేణులలోని అడవులలో నివసిస్తున్నారు. ఇట్టి గిరిజనులు అడవులలో నివసించడం వల్ల ఆటవిక జీవనానికి అలవాటు పడినారు.

ఈ కొండారెడ్లు తమబాగోగులకై గిరిజన సమాజం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సమాజంను 'కులపంచాయతీ' ద్వారా నిర్వహించటం జరగుతుంది. ఇట్టి గిరిజన సమాజంలో పితృస్వామ్య కుటుంబాలు ఉన్నాయి. వీరు ఏకభార్యత్వం అనే నియమ నిబంధనను పాటిస్తున్నారు. కానీ కొంత మంది గిరిజనులు బహుభార్యత్వంను కలిగి ఉన్నారు. వీరు మేనరిక వివాహ పద్ధతులను పాటించకుండా బహిర్వివాహ పద్ధతులను పాటిస్తున్నారు.

అంతేగాకుండా గిరిజనులు తమ పేరు ముందు ఇంటిపేరును చేర్చటం వంటి పద్ధతులను కూడా పాటిస్తున్నారు. గిరిజనులు నివసించే ప్రాంతాన్ని గ్రామమని పిలుస్తారు. ఆ గ్రామానికి ఒక గ్రామపెద్దను ఎన్నుకొని, ఆయన ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపడతారు. ఆ గ్రామపెద్దను గిరిజనులు 'పెద్దకాపు' అని పిలుస్తారు. వీరు నదులు, అడవులు, భూమిని, దేవున్ని కొలుస్తూ ప్రతియేటా పండుగలు జరుపుకుంటారు.

ఈ కొండారెడ్ల ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా పోడు వ్యవసాయంతో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా వీరు పండించిన పంటలను తమకు తాము వినియోగించుకుంటారు. వీరి ఉత్పత్తులను మార్కెట్లో అమ్మరు. వీరు వరి, పప్పుధాన్యాలు, రాగులు, కందులు, సజ్జలు, బీన్స్ వంటివి సాగు చేస్తారు. మరియు కలపేతర అటవీ ఉత్పత్తులైన వెదురును సేకరించి, బుట్టలను తయారు చేసి వాటిని సంతలో అమ్మి ఉపాధిని పొందుతున్నారు.

ఈ గిరిజనులు వృక్ష, జంతుజాలం మీదే కాకుండా మొక్కల వేర్లు, దుంపలు, ఆకులు, పండ్లపై ఆధారపడి జీవిస్తున్నారు.

ఇట్టి గిరిజనులు నివసించే అడవులలో పేపర్ ఆధారిత మిల్లు అయిన ఇండియన్ టొబాకో కంపెనీ (ITC) 1977లో ఏర్పాటు చేశారు. తద్వారా వారు ఈ ప్రాంతంలో పంటలను, త్రాగునీరు, వృక్ష సంపదను ఉపయోగించు కోవటంతో గిరిజనులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇట్టి గిరిజనులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, అలవాట్లు కాలానుగుణంగా మారాయి. ఇట్టి గిరిజన ప్రాంతాలలో గ్రామసభ అనుమతి లేకుండా 'పాపికొండల వన్యప్రాణి సంరక్షణ' కేంద్రంను ఏర్పాటు చేశారు. తద్వారా వారి ఆటవిక హక్కులు, సంస్కృతులను కోల్పోయారు. పాపికొండల పర్యాటకం వల్ల సహజ వాతావరణ కాలుష్యం ఏర్పడటంతో గిరిజనులు జీవితాలు, జీవనోపాధులు సన్నగిల్లాయి.

గిరిజనేతరులు, గిరిజన ప్రాంతానికి వచ్చి గిరిజన మహిళలను పెళ్ళి చేసుకోవటం, తద్వారా ఆ గిరిజన మహిళల ద్వారా గిరిజనేతరులు భూమి హక్కును పొంది, తర్వాత గిరిజన మహిళలను విడిచిపెట్టడం అనేవి ఇక్కడ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. గిరిజనులకు సంబంధించి అనేక చట్టాలు ఉన్నప్పటికీ, గిరిజనులను రక్షించలేక పోతున్నాయి. వీరిని మార్కెట్ ఆధారిత వ్యవస్థలో తీసుకురాగలిగితే సాంస్కృతిక మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో వీరు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం వీరికి తగిన సహాయక చర్యలను ముమ్మరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ✸

# పోర్ట్‌ఫోలియో 25!

**అం**తర్జాతీయ సహకార దినోత్సవం! ప్రపంచ జనాభా దినోత్సవం! మండేలా దినోత్సవం! మలాలా దినోత్సవం! గురుపూర్ణిమ!

యూకేలో థెరెసా ప్రధాని అయ్యే అవకాశముంది. అమెరికాలో ట్రంప్, హిల్లరీ క్లింటన్‌లు తమతమ పార్టీల నుంచి అధ్యక్ష పదవికి అధికారిక అభ్యర్థులుగా పోటీ పడనున్నారు. ఆఫ్గాన్‌లో కిడ్నాప్‌కు గురైన జూడిత్ తిరిగి స్వదేశం చేరుకుంది.

కేంద్రంలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ పూర్తయింది. వివిధ మంత్రిత్వ శాఖలను, విభాగాలను పునర్వ్యవస్థీకరించే పని జరుగుతోంది. ఇంకా అనేక కార్యదర్శి పదవులను భర్తీ చేయాల్సి ఉంది.

ఇతర అంశాలకన్నా ఉగ్రవాదమే ఎక్కువగా వార్తల్లో ఉంది.

'ప్రపంచాన్ని మార్చడం: సుస్థిర అభివృద్ధి కోసం 2030 అజెండా', సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు లేదా అంతర్జాతీయ లక్ష్యాలను సెప్టెంబర్ 25, 2015న ఆమోదించడం జరిగింది. ఆ 17 లక్ష్యాలు ఇలా ఉన్నాయి.

1. పేదరిక నిర్మూలన
2. ఆకలి నిర్మూలన
3. అందరికీ, అన్ని వయసుల వారికీ ఆరోగ్యం
4. సమ్మిళిత, సమాన, నాణ్యమైన విద్యావకాశాలు, అందరికీ జీవిత పర్యంతం నేర్చుకునే అవకాశాలు
5. లైంగిక సమానత్వం
6. పరిశుభ్రమైన నీరు, అందరికీ పారిశుద్ధ్యం
7. అందరికీ అందుబాటులో చవకైన, నమ్మకమైన, సుస్థిరమైన, పరిశుభ్రమైన విద్యుత్
8. పూర్తిస్థాయి, ఉత్పాదక ఉపాధి మరియు అందరికీ గౌరవప్రదమైన పని
9. తగిన మౌలిక సదుపాయాలు; సమ్మిళిత, సుస్థిర పారిశ్రామికీకరణ, ఆవిష్కరణ
10. దేశాలలోను, దేశాల మధ్య అసమానతల నిర్మూలన
11. సుస్థిరమైన పట్టణాలు, సమాజం
12. బాధ్యతాయుత వినియోగ, ఉత్పత్తి విధానాలు
13. పర్యావరణ పరిరక్షణ
14. సాగర వనరుల జీవుల రక్షణ
15. భూతల జీవుల రక్షణ
16. శాంతి, న్యాయం, బలమైన సంస్థలు
17. లక్ష్యాల కొరకు భాగస్వామ్యాలు

ఈ లక్ష్యాల సాధన కోసం మనమంతా చేయీచేయీ కలిపి పని చేయాలి. మనకు అనేక ప్రజా ఉద్యమాలు కావాలి. ఈ లక్ష్యాల సాధనకు 'అక్షర' తన వంతుగా 'పోర్ట్‌ఫోలియో 2025'పై పని చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

* 'జీవనోపాధులు' (ఈ-మాసపత్రిక, జర్నల్, సమాచార-పోర్టల్/వెబ్ ఛానెల్, టీవీ ఛానెల్) దినిలో –
    - ♦ ఆన్‌లైన్/దూర విద్య
    - ♦ L-ప్రసంగాలు/సంభాషణలు
    - ♦ LSIలు, LSOలు, LSEలు, GPలు, CBOలు, చిన్న CSOల డాటాబేస్‌లు
* జీవనోపాధుల వనరులు –
    - ♦ పుస్తకాలు/ఈ-పుస్తకాలు
    - ♦ జీవనోపాధుల సాహిత్యం – పుస్తకాలు, వ్యాసాలు, కథలు, కేస్ స్టడీలు, పాటలు, వీడియోలు
    - ♦ జీవనోపాధి వనరుల షాప్
* జీవనోపాధుల సహకారం –
    - ♦ విజనింగ్, వ్యూహాత్మక ప్రణాళిక/నిర్వహణ, సంస్థాగత రూపకల్పన/నిర్మాణం
* జీవనోపాధుల అభ్యాసం –
    - ♦ నేర్చుకునే కార్యక్రమాలు, VLM నేర్చుకునే కార్యక్రమాలు, కలయికలు, ఓరియంటేషన్
    - ♦ సంస్థలతో కలిసి భాగస్వామ్యానికి దీర్ఘకాలిక కార్యక్రమాలు
    - ♦ జీవనోపాధుల విద్యాంశాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులను ప్రభావితం చేయడం
    - ♦ గ్రాడ్యుయేటెడ్ ఫెలోషిప్స్: యువ ఇంటర్న్‌ల నుంచి ప్రతిష్టాత్మక ఫెలోస్ వరకు
    - ♦ మార్గదర్శకత్వం
* అమలులో సహకారం (విజనింగ్, ప్రణాళిక తయారీ, నాయకత్వం, నిర్వహణ, అమలు, పర్యవేక్షణ, అభ్యాసం)
    - ♦ గ్రామాల దత్తత (శిక్షణ, దారి చూపడం), CBOలు, గ్రామ పంచాయితీలు, చిన్న CSOలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ సేవలు మొ.వి.
    - ♦ LFలో ఫీల్డ్ స్టేషన్లు, మరియు ఫీల్డ్ ప్రాక్టీస్
    - ♦ మారుమూల, నిర్లక్ష్యం చేయబడ్డ ప్రాంతాలలో పని చేసే సంస్థలతో భాగస్వామ్యంతో పాటు ఇతర క్షేత్రస్థాయి భాగస్వామ్యాలు.
    - ♦ దీర్ఘకాలిక సహకార భాగస్వామ్యాలు
    - ♦ LSIలు, LSEలు, LSOకు సహకారం
    - ♦ క్షేత్రస్థాయి కార్యకర్తలు, సంస్థలు, మహానుభావులకు పురస్కారాలు
    - ♦ కాంగ్రెస్(లు)
* నైపుణ్య సహకారం (కౌన్సెలింగ్, కోచింగ్ ఈ-క్లాసులు, మెటీరియల్, పరీక్షలు, ప్లేస్‌మెంట్, ఎంపిక, చేర్చుకోవడం)
* విలువ గొలుసు నైపుణ్యాలు అందజేయడం, అభివృద్ధి రంగ నైపుణ్య మండలి(ళ్లు)
* అభివృద్ధి ప్రాజెక్టులు/కార్యక్రమాలకు సహకారం కోసం L-PR-D ప్రొఫెషనల్స్ యొక్క జాతీయ నెట్‌వర్క్/కన్సార్టియం
* జీవనోపాధుల విషయంలో సరికొత్త ఆలోచనలు మరియు ఆచరణకు సహకారంపై ప్రచారం – సమగ్ర TRUE జీవనోపాధుల ఫ్రేమ్‌వర్క్, LEAP విధానాలు, విలువ గొలుసు మొ.వి.
* L-PR-D ప్రొఫెషనల్స్ యొక్క సంస్థ/ఫోరమ్
* L-PR-D కమ్యూనిటీ ప్రొఫెషనల్స్ యూనియన్
* మిషన్ 10 మిలియన్ (సమిష్టీకరణ కొరకు లీడర్లు/యానిమేటర్లు/ఫెసిలిటేటర్లు)

**జి. మురళీధర్** ✷

## ఆమ్ ఆద్మీ సంభాషణ

### మా పిల్లలకు మంచి విద్యను అందించాలి...

**మీ గురించి మరియు మీ కుటుంబం వివరాలు తెలపండి?**

నా పేరు బి. రాజు, వయస్సు 39 సంIIరాలు. మా స్వగ్రామం పోచంపల్లి, నల్లగొండ జిల్లా, తెలంగాణా రాష్ట్రం. నేను 10వ తరగతి వరకు చదువు కున్నాను. మా కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా నేను ఉన్నత చదువులు చదవలేకపోయాను. మా నాన్నగారు 15 సంIIరాల క్రితం చనిపోయాడు. నా కుటుంబంలో నేను, నా భార్య, ఇద్దరు పిల్లలు మరియు మా అమ్మ, ఇద్దరు తమ్ముళ్ళతో కలిసి నివసిస్తున్నాను. నా పిల్లలు చదువుకుంటున్నారు. పెద్ద తమ్ముడు రోజువారీ కూలీ పనిచేస్తున్నాడు. చిన్న తమ్ముడు హైదరాబాద్‌లో ఆటోమొబైల్ షాప్‌లో పనిచేస్తున్నాడు. అందరం కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నాము. మేము చేనేత కుటుంబానికి చెందినవారము.

**మీరేమి పనిచేస్తున్నారు?**

నేను గత 2 సంIIరాలుగా మాస్టర్ వీవర్ ఇంట్లో చేనేత (మగ్గం) పనిచేస్తున్నాను. మేము మాస్టర్ వీవర్ ఇంటికి సమీపంలో ఉండటంతో నా భార్య కూడా చేనేత పని చేస్తుంది. దీనిద్వారా నెలకు సుమారు రూ.15 వేల వరకు సంపాదిస్తున్నాము.

**మీరు ఈ పనిని ఎక్కడ నేర్చుకున్నావు?**

నా పాఠశాల చదువు పూర్తయిన తరువాత మాగ్రామంలో చీరల షాపులో కొన్ని సంవత్సరాలు పనిచేశాను. కానీ నాకు వచ్చే సంపాదన తక్కువగా ఉండటంతో మా పొరుగింటి వారిదగ్గర మగ్గం పనినేర్చుకున్నాను. ఆ తరువాత కొంతకాలం మగ్గంపైన ఆధారపడి జీవించాను. ఇట్టి పనివల్ల సరైన కూలీ పొందలేకపోయాను. దాంతో మగ్గం పని మానేసి, హైదరాబాద్‌లోని టైర్ల కంపెనీలో కార్మికునిగా పనిచేశాను. కానీ, గత రెండు సంవత్సరాల క్రితం కంపెనీ అనివార్య కారణాలతో మూతపడింది. అప్పుడు తిరిగి వచ్చి మళ్ళీ మా చేనేత/మగ్గం పనిని చేయడం మొదలుపెట్టాను.

**నీవు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

మా కూతురు ఆరోగ్యం బాగలేకపోవడం వల్ల మా మాస్టర్ వీవర్ దగ్గర రూ.70,000లు అప్పు తీసుకొచ్చి బాగుచేయించాను. అంతేగాకుండా నేను నూతన ఇంటి నిర్మాణం చేపట్టడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాను. మార్కెట్లో చేనేత పరిశ్రమ సంక్షోభం ఉండటంతో మేము ఉత్పత్తి చేసిన చీరలకు సరైన కూలీని పొందలేకపోతున్నాము. ఒకవేళ మా చేనేత ఉత్పత్తులకు మంచి మార్కెట్ ఉంటే మేము సరైన ధరలు పొందగలుగుతాము. లేకపోతే ఆర్థిక పరమైన సమస్యలు ఇంకా తీవ్రమవుతాయి.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నా పిల్లలకు మంచి విద్యను అందించడం, మరియు నాకున్న అప్పులను తీర్చేయాలి. అంతేగాకుండా నా తమ్ముళ్ళకు మంచి సంబంధం చూసి వివాహం చేయాలనుకుంటున్నాను. *

## నిస్సహాయుల సంభాషణ

### వ్యాపారాభివృద్ధి చేయాలనీ...

**మీ గురించి మరియు కుటుంబ నేపథ్యం చెప్పండి?**



నా పేరు పి. రాములు, వయస్సు 45 సంIIరాలు. నేను నిరక్షరాస్యున్ని. నా స్వస్థలం వెంకటాపురం గ్రామం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా కుటుంబంలో నేను, నా భార్య మరియు కొడుకులతో కలిసి నివసిస్తున్నాను. నా భార్య మరుగుజ్జురాలు. నా కొడుకు ఖమ్మంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. నేను వికలాంగుడిని.

**మీరు ఏ విధంగా వికలాంగుడిగా మారారు?**

నేను 11 సంIIరాల వయస్సులో ఉన్నప్పుడు ప్రమాదవశాత్తు జరిగిన బస్సు యాక్సిడెంట్‌లో నా ఎడమకాలును కోల్పోయాను. అందుకుగాను ప్రభుత్వం నుండి రూ.40 వేలు నష్టపరిహారంను పొందాను. ఇట్టి డబ్బులలో రూ.15 వేలు లాయర్ ఫీజుల ఖర్చులకు గాను చెల్లించాను.

**మీరు ఏం పనిచేస్తున్నారు?**

నేను గత 6 సంIIరాలుగా చెప్పులు కుట్టేపనిని చేస్తున్నాను. ఇట్టి పనిని మా పొరుగువారి నుండి నేర్చుకున్నాను. ఈ పనిచేస్తూ రోజుకు రూ.150-200ల వరకు సంపాదిస్తాను. నేను పెట్టుకున్న చిన్న షాపును లాల్ల సైదులు అనే ముస్లిం రంజాన్ పండుగకుగాను నాకు బహుమతిగా ఇచ్చాడు.

**మీరు గతంలో ఏం పనిచేసేవారు?**

నేను చెప్పులు కుట్టే పనికంటే ముందుగా భిక్షాటన చేసేవాడిని. నేను ప్రతిరోజు బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో మరియ వివిధ ప్రాంతాలలో తిరుగుతూ భిక్షం ఎత్తుకునేవాడిని. గతంలో నేను 15 సంIIరాలు గుజరాత్ రాష్ట్రంలో ఉండి భిక్షాటన చేశాను. భిక్షాటన చేసిన ద్వారా వచ్చిన డబ్బునంతయు స్థానిక పోలీసులు, దొంగలు ఎత్తుకెళ్ళేవారు. తరువాత కాలంలో నా స్వస్థలానికి వచ్చేసి పెళ్ళి చేసుకున్నాను. నా కొడుకు 5 సంIIరాలు ఉన్నప్పుడు నేను భిక్షాటన మానేసి చెప్పులు కుట్టే పనిని మొదలుపెట్టాను.

**మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

నేను, నా అంగవైకల్యం మరియు నా భార్య ఆరోగ్యం వంటి రెండు సమస్యలు ఎదుర్కొంటున్నాను.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

ప్రభుత్వం నుండి నేను వికలాంగుల పింఛను (సదరం) కింద నెలకు రూ.1500లు పొందుతున్నాము. వీటితోపాటు ఓటర్‌కార్డు, రేషన్ కార్డు మరియు ఆధార్‌కార్డులను పొందాను. అదేవిధంగా నేను వికలాంగుల స్వయం సహాయక సంఘంలో సభ్యునిగా ఉన్నాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నాకు ఒకవేళ ప్రభుత్వం ఆర్థికపరంగా సహకరిస్తే నా చెప్పుల కుట్టే షాపులో కొత్త చెప్పుల వ్యాపారం చేయాలనుకుంటున్నాను. మరియు నా కొడుకుకు మంచి విద్యను అందించాలి. నా భార్య ఆరోగ్యం కూడా బాగు చేయించాలనుకుంటున్నాను. *

## మహిళా జీవితాలను మెరుగుపరచాలి...



**మీ గురించి చెప్పండి?**

నా పేరు దుర్గం శివక్క, వయస్సు 25 సం॥రాలు. ప్రస్తుతం నేను దూరవిద్య ద్వారా డిగ్రీ చదువుతున్నాను. మా స్వగ్రామం చింతగూడెం, ఏటూరు నాగారం మండలం, వరంగల్ జిల్లా. నా కుటుంబంలో నేను, నా భర్త మరియు ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నాను. ప్రస్తుతం నా భర్త హన్మకొండలో ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు. నా పిల్లలు నర్సరీ చదువుతున్నారు. మాకు 2 ఎకరాల వర్షాధార భూమి, ఒక ఎకరం సాగుభూమి కలదు. ఈ భూమిని మేము కౌలుకు ఇచ్చాము.

**మీరు ఏం పనిచేస్తారు?**

నేను 2014 సం॥రం నుండి ఏటూరు నాగారం మండల మహిళా సమాఖ్య (MMS)లో కార్యదర్శిగా పనిచేస్తున్నాను. మరియు మా గ్రామైక్య సంఘం (VO)కు అధ్యక్షురాలిగా, మా స్వయం సహాయక సంఘాని(SHG)కి సభ్యురాలిగా ఉన్నాను. MMS కార్యదర్శిగా నా బాధ్యతలు: ముఖ్యంగా MMS సమావేశంను ప్రతినెల 4న MMS భవనంలో నిర్వహించడం, సమావేశ ఎజెండాను MMS కార్యవర్గసభ్యులు మరియు VO సభ్యులతో రూపొందించడం. VO,SHGలకు సంబంధించిన పొదుపు, చెల్లింపులు, రుణాలు, వడ్డీ, అభయహస్తం, ఇన్సూరెన్స్, జెండర్ సమస్యలు మరియు క్షేత్రస్థాయిలో గల సమస్యలు చర్చించటం జరుగుతుంది. ఆ తరువాత సభ్యుల కోరిక మేరకు సమావేశ తీర్మాణం చేయటం జరుగుతుంది.

నా విధి నిర్వహణలో భాగంగా VO, SHGల సభ్యులకు అవగాహన పెంచటం, తద్వారా పొదుపు, చెల్లింపులు, రుణాలు, సంఘాల నిర్మాణం, సంఘాల బలోపేతం చేయడానికి కృషిచేస్తుంటాను. క్షేత్రస్థాయిలో వాటి పనితీరును మెరుగు చేయడం, MMS, VO, SHGలలోని అపరిష్కృత సమస్యలను పరిష్కరించటం, తదనుగుణంగా ముందుకు తీసుకెళ్ళటం చేస్తుంటాను. మా MMS పరిధిలో 54 VOలు, 193 SHGలు ఉండగా, అందులో MMSకు 'సి' గ్రేడ్, VOలకు 'బి' గ్రేడ్, SHGలకు 'ఎ' గ్రేడ్‌లు ఉన్నాయి.

**మీరు ఏమైనా శిక్షణలు తీసుకున్నారా?**

లీడర్‌గా, సభ్యురాలు నిర్వహించాల్సిన బాధ్యతలు, VOల నిర్వహణ, ఆర్థికపరమైన లావాదేవీలు, బుక్‌కీపింగ్, SHGల అభివృద్ధి మరియు సమస్యలను ఎదుర్కొనేందుకుగాను తగిన శిక్షణను పొందాను.

**మీరు క్షేత్రస్థాయిలో ఏమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

అవును. చాలా SHGల మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. అందువల్ల వారు SHGలకు సంబంధించిన వివిధ విషయాలను సరిగా అర్థం చేసుకోలేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు మరియు ఉపాధిహామీ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ లక్ష్యం ఏమిటి?**

నా సేవలను మా SHGల సభ్యులకు అందించటం ద్వారా మహిళల జీవితాలను పేదరికం నుండి విముక్తి చేసి, వారు మెరుగుపరచడానికి కృషి చేయాలనుకుంటున్నాను. ✸



## పేదలకు సేవలను అందిస్తాను...



**మీ గురించి చెప్పండి?**

నా పేరు ఎల్లప్ప, వయస్సు 41 సం॥రాలు. మాది పేరపల్లి గ్రామం, నారాయణ్‌పేట మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ. మా కుటుంబంలో నేను, నా భార్య, మా తల్లిదండ్రులు మరియు అన్నదమ్ములు కలిసి నివసిస్తున్నాము. మాకు 5 ఎకరాల వర్షాధార భూమి ఉంది. దీనిని మా అన్న సాగుచేస్తాడు. వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీ పనులు చేస్తుంటాడు. నా తమ్ముడు ముంబాయిలో పనిచేస్తున్నాడు. నా తండ్రి మా ఊర్లో భూస్వామి దగ్గర పాలేరు పనిచేస్తున్నాడు. నాభార్య, తల్లి ఇంటి పనులు చేస్తూ, కూలీ పనులకు కూడా వెళ్తుంటారు.

**మీరు ఏం చదువుకున్నారు?**

నేను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను. ఆర్థికపరమైన ఇబ్బందుల వలన నేను పై చదువులు చదవలేకపోయాను.

**ప్రస్తుతం మీరు ఏమి పనిచేస్తున్నారు?**

నేను 2012 సం॥రం నుండి 'ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్'లో మండల రీసోర్స్ పర్సన్ (MRP)గా పనిచేస్తున్నాను. నా విధులలో భాగంగా సామాజిక దురాచారం అయినటువంటి జోగిని వ్యవస్థ, దాని ప్రభావిత అంశాల పట్ల జోగిని స్త్రీలను చైతన్య పరుస్తుంటాను. ఈ జోగినిలు సమాజానికి తమకుతాము బయటకు చెప్పుకోలేక అనేక దుర్భర పరిస్థితులను అనుభవిస్తూ కదుదయనీయ హృదయ విదారకంగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఈ పరిస్థితులలో నా ఉద్యోగ బాధ్యతగా జోగినిలను గుర్తించి, వారికి సంబంధించిన వివరాలను కేస్‌స్టడీ రూపంలో పొందు పరచడం, వాటిని మా సంస్థకు రిపోర్టుల రూపంలో అందిస్తుంటాను. మా సంస్థ వాటిని పరిశీలించి జీవనోపాధికి సంబంధిత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా వారికి వడ్డీతో కూడిన రుణాలను అందించటం, తద్వార వారు చిన్న చిన్న దుకాణాలు నెలకొల్పుకోవడం జరిగింది. ఇట్టి రుణాలు మా సంస్థ పొందే విరాళాలపై ఆధారపడి ఉంటుంది. అవి: పిండి గిర్నీలు, కారం మిల్లు, కూరగాయల దుకాణాలు, లేడీస్ ఎంపోరియం, టీకొట్టు, చిన్న కిరాణ కొట్టుల వంటి నిర్వహిస్తున్నారు.

జోగినిలకు, వారి పిల్లలకు ప్రభుత్వం నుండి రావల్సిన పథకాలకు నేను సహాయ సహకారాలను అందిస్తూ, జోగినిల జీవితాలలో మార్పు తెచ్చేందుకు మా సంస్థ ద్వారా కృషి చేస్తున్నాను.

**మీరు గతంలో ఎక్కడ పనిచేశారు?**

గతంలో నేను 'ఆశ్రయ్' అనే స్వచ్ఛంద సంస్థలో పనిచేశాను, ఇది మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఇది కూడా జోగిని వ్యవస్థపై పనిచేస్తుంది.

**మీరేమైన శిక్షణలు తీసుకున్నారా?**

నేను బాలలహక్కులు, జీవనోపాధులు, మహిళా సాధికారత మరియు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వంటి వంశాలపై శిక్షణను పొందాను.

**మీరు క్షేత్రస్థాయిలో ఏమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

అవును. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నప్పుడు జోగినిలు తమ సమాచారం పూర్తిగా చెప్పకపోవడం మరియు తక్కువ వేతనం వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాను.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను పేద ప్రజలకు సేవలను అందిస్తూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు అవిరామంగా కృషిచేస్తాను. ✸

# అభివృద్ధి కార్యకర్తగా ఉండాలనీ...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు మొయ్య మహేశ్, వయస్సు 28 సం॥రాలు. నేను మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (MSW)ను పూర్తి చేశాను. మా గ్రామం కొండాపూర్, మిర్దొడ్డి మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

**మీరు ఎక్కడ పనిచేస్తున్నారు?**

నేను 2016 ఏప్రిల్ నుండి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (EDII) స్పాన్సర్ చేసిన ప్రాజెక్టులో బ్లాక్ లెవల్ కో–ఆర్డినేటర్ (BLC)గా ఏటూరు నాగారంలో పనిచేస్తున్నాను.

**మీ పని నేపథ్యం గూర్చి చెప్పండి?**

నా ఉద్యోగ నేపథ్యం: ఔత్సాహిక వ్యాపారాలను ఏర్పాటుచేయటం, వాటిని అభివృద్ధి చేయటం, గ్రామాలలో చిన్న చిన్న వ్యాపారాలను నెలకొల్పేందుకు ప్రోత్సహించటం, ఔత్సాహిక యువకులను వ్యాపారం చేసేందుకు ఆత్మస్థైర్యం నింపడం వంటివి. దీనిలో భాగంగా ఏటూరు నాగారం, మంగపేట, తాడ్వాయి మండలాలలో ఈ తరహా కార్యక్రమాలను చేపట్టేలా చూడటం. దీనికి క్షేత్రస్థాయిలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (CRP)ల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము.

ప్రాజెక్టు అమలులో భాగంగా CRPలు గ్రామాలలో సర్వే చేసి గ్రామంలోని వ్యాపారాల(ఎంటర్‌ప్రైజెస్)కు గల అవకాశాలు, ఏఏ వ్యాపారాలు ఏర్పాటు చేయవచ్చు, ఎన్ని ఏర్పాటు చేయవచ్చు వంటి విషయాలను సేకరిస్తారు. ఇట్టి విషయాల ఆధారంగా విశ్లేషణ చేసి వివిధ గ్రామాలలో వ్యాపారాలకు గల అవకాశాలకు ప్రోత్సహిస్తుంటాము. ముఖ్యంగా పేదమహిళలు, మైనారిటీలు, యువత, బడుగు బలహీనవర్గాలు వ్యాపారాల ఏర్పాటుకు అవకాశం కల్పించి వారి పేదరికాన్ని పారద్రోలి, సుస్థిర అభివృద్ధి నెలకొల్పేలా చూడటం జరుగుతుంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా CRPలు 120 గ్రామాలలో సర్వే చేశారు. ఈ సర్వే గణన అంతయు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మొబైల్ యాప్ ద్వారా చేశారు. దీని ద్వారా పై గ్రామాలలో 2400 దుకాణాలు, 80 రకాల వ్యాపారాలు ఉన్నట్లు తెలిసింది. వీటిలో ముఖ్యంగా కిరాణ మరియు జనరల్ స్టోర్లు, మెడికల్, ఫర్టిలైజర్, టైలర్, మొబైల్, టి.వి. మెకానిక్ షాపులు మొ.వి ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం దగ్గరలోని హన్మకొండ, మణుగూర్‌కు వెళ్ళటం జరుగుతుంది. ఈ క్రమంలో ఇక్కడ అనేక వ్యాపారాలు చేయడానికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. అందువల్ల మేము రానున్న 4 సం॥రాలలో 1600 వ్యాపారాలు నెలకొల్పేలా చూస్తున్నాము. ఆ దిశగా మా ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాము.

ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యంలో భాగంగా మహిళలు వివిధ రకాలైన సమిష్టి వ్యాపారాలు ఏర్పాటుచేసేలా చూడటం. ముఖ్యంగా చేతి అల్లికలు, వ్యవసాయానికి సంబంధించి, పారిశుద్ధ్యం మొ.వి. లాభదాయకమైన వ్యాపారాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం (SVEP) క్రింద గ్రామాలలోని ఔత్సాహిక యువత, మహిళలకు స్వయం ఉపాధిని, స్వయం సమృద్ధిని నెలకొల్పేలా చూడటం జరుగుతుంది.

**మీరు గతంలో ఎక్కడ పనిచేశారు?**

నా చదువు పూర్తయిన తరువాత వివిధ ప్రదేశాలలో సంబంధిత ప్రాజెక్టుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం శిక్షణ ద్వారా నేర్చుకొని మాస్టర్ ట్రైనర్‌గా పనిచేశాను. ముఖ్యంగా 2008–13 కాలంలో మిర్దొడ్డి మండలంలో 500 మంది ANM, ASHA, అంగన్‌వాడీ వర్కర్లకు 12 బ్యాచ్‌లలో శిక్షణ ఇచ్చాను. ఇట్టి శిక్షణలో తల్లిపాలు–శిశువులకు గల ఆవశ్యకత, బాలికల విద్య, పారిశుద్ధ్యం, హెచ్.ఐ.వి/ఏయిడ్స్ వంటి అంశాల పట్ల శిక్షణ ఇవ్వడం జరిగింది.

2014–15 కాలంలో కరీంనగర్‌లోని నవజ్యోతి స్వచ్ఛంద సంస్థలో అక్షయ్ అనే ప్రాజెక్టులో 'సంకల్ప్' అనే కార్యక్రమం క్రింద మెదక్‌లోని 15 మండలాలలో పనిచేశాను. ముఖ్యంగా ఈ ప్రాజెక్టులో టి.బి. అలర్ట్ ఇండియా వారు సహాయ సహకారాలను అందించారు. ఇందులో భాగంగా స్థానికంగా ఉండే వాలంటీర్లను సమన్వయం చేయటం, వారి ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేలా చూడటం, వాలంటరీలు ఇచ్చిన సమాచారం మేరకు వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం, మెరుగైన చికిత్సకు గాను రిఫరల్ హాస్పిటల్స్‌కు పంపించటం జరుగుతుంది.

ఆ ప్రాజెక్టు అనంతరం 2015–16 కాలంలో హెల్పేజ్ ఇండియా సంస్థలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ (PE)గా ఖమ్మంలోని పినపాక మండలంలో పనిచేశాను. అందులో భాగంగా వృద్ధుల స్వయం సహాయక సంఘాల(ESHG)ను ఏర్పాటు చేసేలా చూడటం, తద్వారా వారిని పొదుపు చేసేలా ప్రోత్సహించడం, వారి సంఘాలను బ్యాంకులలో అనుసంధానం చేసేలా చూసి లావాదేవీలు క్రమం తప్పకుండా జరిగేలా చూడటం జరిగింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 56 ESHGలను ఏర్పాటు చేసి వారికి ITDA ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయటం జరిగింది.

**మీ పనిలో భాగంగా ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చెప్పండి?**

నేను నవజ్యోతి సంస్థలో ప్రాజెక్టు అక్షయ్‌లో భాగంగా సంకల్ప్ కార్యక్రమాలలో భాగంగా మెదక్ జిల్లాలో వెనకబడిన ప్రాంతాలైన కంగ్టీ, నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్‌లలో పనిచేస్తున్నప్పుడు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా క్షయవ్యాధిగ్రస్తులతో కౌన్సిలింగ్ ఇవ్వటం, అంటువ్యాధి బారి నుండి రక్షించుకోవడం వంటివి ఉన్నాయి.

**మీరు సాధించిన విజయాల గురించి చెప్పండి?**

నేను యూనిసెఫ్ ప్రాజెక్టులో పనిచేస్తున్నప్పుడు మెదక్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నుండి బెస్ట్ మాస్టర్ ట్రైనర్ అవార్డును, సర్టిఫికెట్‌ను పొందాను.

**మీరు పాల్గొన్న శిక్షణల గురించి చెప్పండి?**

నేను వివిధ రకాలైన శిక్షణలు పొందాను. అందులో యూనిసెఫ్ ప్రాజెక్టుకు సంబంధించి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ అండ్ చైల్డ్ రైట్స్, అక్షయ్ ప్రాజెక్టులో సంకల్ప్ కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్థులకు గుర్తించడం, కౌన్సిలింగ్ ఇవ్వటంపై శిక్షణ, హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా PEగా ESHGలను ఏర్పరచటం, దీనికిగాను అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లి॥ ద్వారా శిక్షణను పొందాను. అదేవిధంగా EDII గుజరాత్ ద్వారా మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లగా తయారు చేసేందుకు, వారికి సాధికారత పెంపొందించేలా శిక్షణను తీసుకోవడం జరిగింది. ఈ శిక్షణలన్నీ బెంగుళూర్, అనంతపురం, హైదరాబాద్ మరియు గుజరాత్‌లలో జరిగాయి. ఈ శిక్షణలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఈ శిక్షణలలో నేర్చుకున్న అంశాలను వల్ల పేద ప్రజలకు సేవలను అందించాలనుకుంటున్నాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అభివృద్ధి కార్యకర్త అవార్డును పొందాలనుకుంటున్నాను. ✸

## ఫోకస్

# నైపుణ్యాభివృద్ధి

ఏ దేశ ఆర్థికాభివృద్ధికైనా, సామాజిక పురోగతికైనా, నైపుణ్యాభివృద్ధి చాలా కీలకం. మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను మరింత పెంచాయి. భారతదేశంలో ప్రతి యేటా సుమారు 12 మిలియన్ల మంది పనిచేసే వయసులోకి అడుగుపెడుతున్నారు. కానీ వీరిలో 21 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. ప్రపంచంలో పని చేసే వయసున్న వారు అధికంగా ఉన్న దేశాల్లో మన దేశం ఒకటి. అయినప్పటికీ నైపుణ్యం అందించే విషయంలో మనం వెనుకబడి ఉన్నాం. మొత్తం శ్రామిక శక్తిలో 10 శాతం మందికి మాత్రమే నైపుణ్య శిక్షణ అందుబాటులో ఉంది. దీనిలో 2 శాతం మంది శ్రామికులు అధికారిక సంస్థల నుంచి 8 శాతం మంది సాంప్రదాయేతర సంస్థల నుంచి శిక్షణ పొందుతున్నారు. సరైన నైపుణ్యాలు లేకుండానే చాలామంది మార్కెట్‌లోకి లోకి అడుగుపెడుతున్నారు. అందువల్లే ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి అనేవి మన ప్రభుత్వ అజెండాలో చాలా ప్రాముఖ్యమైవి. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'నైపుణ్యాభివృద్ధి'ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది.



ఏ దేశ ఆర్థికాభివృద్ధికైనా, సామాజిక పురోగతికైనా, నైపుణ్యాభివృద్ధి చాలా కీలకం. మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను మరింత పెంచాయి. భారతదేశంలో ప్రతి యేటా సుమారు 12 మిలియన్ల మంది పనిచేసే వయసులోకి అడుగుపెడుతున్నారు. కానీ వీరిలో 21 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. ప్రపంచంలో పని చేసే వయసున్న వారు అధికంగా ఉన్న దేశాల్లో మన దేశం ఒకటి. అయినప్పటికీ నైపుణ్యం అందించే విషయంలో మనం వెనుకబడి ఉన్నాం. మొత్తం శ్రామిక శక్తిలో 10 శాతం మందికి మాత్రమే నైపుణ్య శిక్షణ అందుబాటులో ఉంది. దీనిలో 2 శాతం మంది శ్రామికులు అధికారిక సంస్థల నుంచి 8 శాతం మంది సాంప్రదాయేతర సంస్థల నుంచి శిక్షణ పొందుతున్నారు. సరైన నైపుణ్యాలు లేకుండానే చాలామంది మార్కెట్‌లోకి లోకి అడుగుపెడుతున్నారు. అందువల్లే ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి అనేవి మన ప్రభుత్వ అజెండాలో చాలా ప్రాముఖ్యమైవి.




గత ఆరు దశాబ్దాల కాలంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ అనేక మార్పులకు లోనైంది. గతంలో ఉపాధి కల్పనలో, జాతీయ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా అధికంగా ఉండేది. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. జీడీపీలో వ్యవసాయ రంగం వాటా బాగా తగ్గిపోయింది. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు కూడా వ్యవసాయాన్ని విడిచిపెట్టి పట్టణాలకు వలస వెళ్లిపోవడమో లేక ఇతర రంగాల్లోకి మారిపోవడం జరుగుతోంది. ఈ పరిస్థితులు, ప్రజలు బలవంతంగా నూతన నైపుణ్యాలు నేర్చుకోవలసిన అవసరాన్ని కల్పిస్తున్నాయి. దేశంలో సుమారు 90 శాతం శ్రామికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరు ఎటువంటి అధికారిక సంస్థల నుంచి నైపుణ్య శిక్షణ తీసుకోలేదు. మన దేశంలోని శ్రామికులను నైపుణ్య, అర్ధ నైపుణ్య, నైపుణ్యం లేని వారు అని మూడు రకాలుగా విభజించవచ్చు. వీరిలో అత్యధికులు ఎటువంటి నైపుణ్యమూ లేని వారే.

నైపుణ్యాభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానాల రూపకల్పన; ఉపాధి కల్పన పథకాలు; ప్రపంచ బ్యాంకు, భారత ప్రభుత్వ నిధులతో ప్రస్తుత శిక్షణా సంస్థలను మెరుగుపరచడం; జాతీయ నైపుణ్యాభివృద్ధి ఏజెన్సీ (NSDA) స్థాపన; జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (NSDC) ఏర్పాటు; 50 వేల నైపుణ్యాభివృద్ధి కేంద్రాల (SDC) స్థాపన; జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్ (NSDM) ఏర్పాటు మరియు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలను నైపుణ్యాభివృద్ధిలో భాగస్వాములను చేయడం వంటి చర్యలు దీనిలో ముఖ్యమైనవి.

యేటా ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న 12 మిలియన్ల నిరుద్యోగుల్లో కేవలం 2.5 మిలియన్ల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారు. నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కేవలం నాలుగు మిలియన్ల మందికి మాత్రమే అందుతున్నాయి. మన దేశంలో ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న వారు కోట్లాదిమంది ఉన్నారు. తగిన అర్హతలు కలిగి ఉపాధి పొందలేని పరిస్థితి ఒకవైపున ఉంటే, తగిన అర్హతలు కలిగిన వ్యక్తులు లేక ఉద్యోగాలను భర్తీ చేయలేని పరిస్థితి మరో వైపు ఉంది. భారతదేశంలో ఇలా తగిన అర్హతలు కలిగిన వారిని భర్తీ చేయడం 48 శాతం కష్టంగా ఉంటే, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఇది 38 శాతం వరకు ఉంది. నైపుణ్యం, విషయ పరిజ్ఞానం లేకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని అనేక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. మన దేశంలో కేవలం 10 శాతం మాత్రమే నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందు తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 80 నుంచి 90 శాతం ఉంది. సంఘటిత రంగంలో కేవలం 25 శాతం మంది ప్రొఫెషనల్స్‌కు మాత్రమే ఉద్యోగాలు పొందే అర్హత ఉందని ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక చెబుతోంది.



భారతదేశంలో సుమారు 90 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో ఉన్నారు. వీరు తమ

నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఎలాంటి శిక్షణా సంస్థలు లేవు. వీరంతా కుటుంబ వృత్తి లేక యజమాని కింద పనిచేస్తూ నేర్చుకోవడంలాంటి మార్గాల్లో నైపుణ్యాన్ని పొందడం లేదా మెరుగుపరుచుకోవడం చేస్తున్నారు. ఇలాంటి శిక్షణకు సాధారణ విద్యతో లేదా ధృవీకరణతో ఎలాంటి సంబంధం ఉండదు. మన దేశంలో వివిధ సంస్థల ద్వారా నైపుణ్య శిక్షణ పొందుతున్న శ్రామికులు 5 శాతం లోపే ఉన్నారు. నైపుణ్య శిక్షణ సాంప్రదాయ, సాంప్రదాయేతర మార్గాల్లో అందుతోంది. ఈ క్రింద పేర్కొన్న మార్గాల ద్వారా నైపుణ్య శిక్షణా సదుపాయాలు అందుబాటులో ఉంటున్నాయి.



* ప్రొఫెషనల్ కాలేజీల ద్వారా ఉన్నత సాంకేతిక విద్య

* పాఠశాలల్లో వృత్తి విద్య

* ప్రత్యేక సాంకేతిక శిక్షణాసంస్థల్లో శిక్షణ

* అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్

అనేక సంస్థలు వివిధ స్థాయిల్లో వృతి విద్య, శిక్షణ అందిస్తున్నాయి. ఏటా సుమారు 3.1 మిలియన్ల మంది విద్యార్థులు వృతివిద్య శిక్షణ పొందుతున్నారు. ప్రభుత్వ ఐటీఐలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలోని ఐటీసీలు, వృత్తి విద్య పాఠశాలలు, శిక్షణ మరియు అప్రెంటిస్‌షిప్ సంస్థల ద్వారా వీరికి వృత్తి విద్య శిక్షణ లభిస్తోంది. గతంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణలో ప్రభుత్వ సంస్థల పాత్రే ఎక్కువగా ఉండేది. గత మూడు దశాబ్దాల్లో ఆ స్థానాన్ని ప్రైవేటు సంస్థలు ఆక్రమించాయి.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ (DGET) ఏజెన్సీ నేడు విధానాల రూపకల్పన, ప్రమాణాల నిర్దేశం, గుర్తింపు మంజూరు, తనిఖీలు, ధృవీకరణ వంటి విధులను నిర్వహిస్తోంది.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు 2500 గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణా సంస్థల (RUDSETIs) ద్వారా నైపుణ్యాభివృద్ధితో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహిస్తున్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి కార్యక్రమం మరియు ఇతర పథకాల ద్వారా ఏటా కనీసం లక్ష మందికి శిక్షణ అందజేస్తోంది. స్వర్ణ జయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (SGSY), ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన (PMRY), ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (KVIC), కృషి విజ్ఞాన కేంద్రం (KVK), జన శిక్షా సంస్థాన్ (JSS), ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDU-GKY) పథకాల ద్వారా శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకొంటున్నారు. ఆర్థికాభివృద్ధిలో నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యతను భారత ప్రభుత్వం ఇప్పుడిప్పుడే గుర్తిస్తోంది. స్థిరమైన, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తాయని 12 పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్నారు.

తయారీ, రిటైల్, నిర్మాణం, బ్యాంకింగ్, ఆరోగ్యం, పర్యాటక రంగాలు ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని భారత ప్రభుత్వం గుర్తించింది.



నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు 21 శాఖలు, విభాగాలు, 35 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, ప్రైవేటురంగం దేశ నైపుణ్యాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నాయి. అట్టడుగు వర్గాల నైపుణ్యాభివృద్ధి కోసం సుమారు 70 పథకాలు రూపకల్పన చేయబడ్డాయి.

నైపుణ్యాభివృద్ధి కోసం 2009లో జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానం (NPSD) రూపుదిద్దుకుంది. నైపుణ్యాలను పెంచడం ద్వారా శ్రామిక సాధికారిత సాధించడం, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో పోటీకి అనుగుణంగా విజ్ఞానాన్ని, అర్హతలను మెరుగుపరచడం ఈ విధానం ముఖ్యాంశాలు. 2022 నాటికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఐదువందల మిలియన్ల యువతకు శిక్షణ అందించడం నైపుణ్యాభివృద్ధి విధానం ప్రధాన లక్ష్యం. దీనిలో ప్రభుత్వం, పరిశ్రమలు, కార్మిక సంఘాలు, స్థానిక ప్రభుత్వాలు, పౌర సామాజిక సంస్థలు, శిక్షణ అందించే ఇతర సంస్థల పాత్రను, బాధ్యతలను స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విధానంలో పలు ముఖ్యమైన అంశాలు:

* సంస్థాగత ఐటీఐలు/వృత్తి విద్య పాఠశాలలు, సాంకేతిక పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, వృత్తి విద్య కళాశాలలు

* మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధిపై నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు

* ప్రైవేట్ రంగం ద్వారా అప్రెంటిస్‌షిప్ మరియు శిక్షణా కార్యక్రమాలు

* పౌర సామాజిక సంస్థల ద్వారా సాంప్రదాయ, సాంప్రదాయేతర శిక్షణ

* ఈ లెర్నింగ్, వెబ్ ఆధారిత అభ్యాసం, దూరవిద్య అభ్యాసం

* వయోజన విద్య, పదవీ విరమణ & విరమణ అయ్యే ఉద్యోగులకు శిక్షణ ఇప్పించడం



ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (PPP) పద్ధతిలో దేశవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలు కలిగిన శిక్షణా సంస్థలను ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి 2009లో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటైంది. భారత ప్రభుత్వం ఈ క్రింది 20 రంగాల్లో 2022 నాటికి ప్రధానంగా ప్రైవేటు రంగంలో 150 మిలియన్ల యువతకు శిక్షణ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

* ఆటో, ఆటో విడిభాగాలు

* భవన మరియు నిర్మాణ సామాగ్రి

* భవనాలు మరియు భవన నిర్మాణం

* రియల్ ఎస్టేట్ సేవలు

* ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ, హార్డ్‌వేర్

* విద్య మరియు నైపుణ్యాభివృద్ధి సేవలు

* ఫుడ్ ప్రాసెసింగ్

* రత్నాలు, ఆభరణాలు

* ఆరోగ్య సంరక్షణ

* టెక్స్‌టైల్స్

* తోలు మరియు తోలు వస్తువులు

* సంఘటిత చిల్లర వ్యాపారము

* టూరిజం మరియు ఆతిథ్యం

* రవాణా మరియు లాజిస్టిక్స్

* మీడియా, వినోదం

* బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవలు

* ఫార్మా మరియు రసాయనాలు

* ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ



* ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందే సేవలు (ITES), నైపుణ్యాభివృద్ధి కోసం NSDC విస్తృతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 471 జిల్లాల్లో 2016 జులై నాటికి 267 భాగస్వామ్య సంస్థలను, 2,952 NSDC భాగసామ్య కేంద్రాలతో పాటు 676 మొబైల్ సెంటర్లను NSDC అభివృద్ధి చేసింది. తన నెట్‌వర్క్ మోడల్ ద్వారా 80,33,299 మందికి శిక్షణ ఇచ్చింది. దేశంలో వృత్తి విద్య, సాంకేతిక శిక్షణ అందించడానికి ప్రస్తుతం 59 కార్పొరేట్, ప్రైవేటు సంస్థలు NSDC తో కలిసి పని చేస్తున్నాయి. నైపుణ్యాభివృద్ధికి నిధుల అవసరం చాలా ఉంది. జాతీయ నైపుణ్యాభివృద్ధి నిధితో కలిసి ప్రస్తుతం NSDC నిధులను సమకూర్చుకుంటోంది. NSDF కు NSDC ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. కేంద్ర ఆర్థిక శాఖ NSDF కేటాయింపులను రూ.15 బిలియన్ల నుంచి 25 బిలియన్లకు పెంచింది. అంతే కాకుండా

ప్రైవేటు కంపెనీల నుంచి నైపుణ్యాభివృద్ధి కోసం నిధులను సేకరిస్తోంది.

స్వయం ప్రతిపత్తిగల సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్‌ను NSDC ఏర్పాటు చేసింది. పారిశ్రామిక సంస్థలు వీటిని నిర్వహిస్తాయి. వృత్తిపరమైన ప్రమాణాల నిర్దేశం, అర్హత కలిగిన సంస్థల ఏర్పాటు, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, రూపకల్పన, నైపుణ్యలేమిపై అధ్యయనం, శిక్షణకు సంబంధించిన అంచనా మరియు శిక్షణార్థుల ధృవీకరణ వంటి పలు విధులను SSC లు నిర్వహిస్తాయి. పారిశ్రామిక రంగం అవసరాలకు అనుగుణంగా ప్రసుత్త వృత్తి విద్యను తీర్చిదిద్దేందుకు సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు కృషి చేస్తాయి. నైపుణ్య అంతరాన్ని పూడ్చడానికి, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా వృత్తివిద్యను తీర్చిదిద్దేందుకు SSC లు మూడు కార్యక్రమాలను ప్రతిపాదిస్తున్నాయి. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:



* పరిశోధన కార్యక్రమాలు నిర్వహించడం: పారిశ్రామిక రంగానికి ఉపయోగపడేలా నైపుణ్యానికి సంబంధించిన అంశాలపై సమగ్ర సమాచార నిధిని ఏర్పాటు చేయడం, నైపుణ్యాభివృద్ధికి సంబంధించి తాజా అంతర్జాతీయ ధోరణులపై సమీక్షలు నిర్వహించడం, నైపుణ్యాల్లో లోపాలను గుర్తించడం, బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం.

* ఉత్పాదకతా సామర్థ్యాన్ని మెరుగుపరచడం: విద్యా సంస్థల భాగస్వామ్యంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం, పారిశ్రామిక కార్మికుల ప్రస్తుత నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేయడం.

* నాణ్యతపై భరోసాను ఇవ్వడం: శిక్షణా సంసలు నాణ్యమైన శిక్షణను అందించే వాటి గుర్తింపు, ధృవీకరణ విషయంలో కఠినమైన నియమ నిబంధనలు అమలు చేయడం.

* దేశంలో అన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల సమన్వయం కోసం 2013లో జాతీయ నైపుణ్యాభివృద్ధి ఏజెన్సీ ఏర్పాటైంది. MSDEలో భాగమైన NSDA స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా వ్యవహరిస్తూ ఈ క్రింది విధులు నిర్వహిస్తుంది.

* 12వ పంచవర్ష ప్రణాళికలో నిర్దేశించిన నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం.

* నైపుణ్యాభివృద్ధిలో కేంద్రమంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రైవేటు రంగం తీసుకుంటున్న చర్యలను సమన్వయపరచడం.

* నైపుణ్యాభివృద్ధి శిక్షణలో నాణ్యత సాధించేందుకు జాతీయ నైపుణ్య అర్హతల వ్యవస్థను పటిష్టంగా అమలు చేయడం. డిమాండ్‌కు అనుగుణంగా ఆయా రంగాల్లో ప్రమాణాలను మెరుగుపరచడం.

* రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి మిషన్లకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించడం.

* ప్రైవేటు రంగం మరియు అంతర్జాతీయ ఏజెన్సీల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించడం.

* ప్రస్తుత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసి వాటి సామర్థ్యం పెంచేందుకు అవసరమైన సూచనలు ఇవ్వడం. జాతీయ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సమాచార నిధి ఏర్పాటు, నిర్వహణ, లేబర్ మార్కెట్ సమాచార వ్యవస్థ అభివృద్ధి.

N·S·D·C
National
Skill Development
Corporation
Transforming the skill landscape



* వెనుకబాటుతనం, వివక్షతకు గురైన ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళలు, వికలాంగుల నైపుణ్యాభివృద్ధి అవసరాలను తీర్చుడం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, విభాగాలు నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సమన్వయపరిచే ముఖ్యమైన బాధ్యతను NSDA నిర్వహిస్తోంది. నైపుణ్యాభివృద్ధి ప్రతిపాదన ఏదైనా NSDA ద్వారానే కేబినెట్ కమిటీకి సమర్పించాల్సి ఉంటుంది. నైపుణ్యాభివృద్ధి కేబినెట్ కమిటీ సమావేశాలకు NSDA ఛైర్మన్ శాశ్వత ఆహ్వానితుడు. జాతీయ నైపుణ్య అర్హతా ప్రమాణాలు (NSQF) 2013 సంవత్సరంలో నోటిఫై చేయబడ్డాయి. 2016 చివరి నాటికి అన్ని ప్రభుత్వ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలకు NSQF సహాయం అందిస్తుంది

భాగస్వామ్య పక్షాల సమన్వయం, నైపుణ్యాభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను మెరుగుపరచడం, నైపుణ్యం కలిగిన శ్రామికుల డిమాండ్-సరఫరా మధ్య అంతరాన్ని పూడ్చుడం, నైపుణ్యాలు అభివృద్ధి పరచడం, కొత్త నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలకు ప్రోత్సహం వంటి లక్ష్యాలతో 2014లో నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు.

నైపుణ్యాభివృద్ధి ద్వారా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను పెంపొందించడానికి భారీ ఎత్తున మరియు వేగంగా సాధికార వాతావరణాన్ని సృష్టించడం, తద్వారా ఉపాధి కల్పన, సంపద సృష్టి జరిగి దేశ ప్రజలందరికీ సుస్థిర జీవనోపాధులు లభించేలా చేసేందుకు 2015లో జాతీయ నైపుణ్యాభివృద్ధి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పాలసీ (NSDEP) రూపకల్పన చేశారు. ప్రతి వ్యక్తి తన జీవిత పర్యంతం నేర్చుకుంటూ పూర్తి శక్తియుక్తులను ఉపయోగించుకుంటూ సాధికారిత సాధించడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశం. 2009లో తీసుకొచ్చిన జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానం స్థానంలో దీనిని ప్రవేశపెట్టారు.

2015 జులైలో నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ (MSDE) జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను స్థాపించింది. వివిధ రంగాలు, రాష్ట్రాలు అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఒకే



రూపు తీసుకురావడం, నైపుణ్యాభివృద్ధి ప్రయత్నాలను సంఘటితం చేయడం, సమన్వయ పరచడం, నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి త్వరగా నిర్ణయాలు తీసుకోవడం వంటి లక్ష్యాలతో ఈ మిషన్‌ను ప్రారంభించారు. మూడు ముఖ్యమైన సంస్థలు NSDC, NSDA, DGT ఈ మిషన్‌లో పాలుపంచుకుంటున్నాయి. భారత ప్రభుత్వం ప్రతి అభ్యర్థి నైపుణ్యాభివృద్ధి కోసం సగటున 3 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది.




ప్రీ-జాయినింగ్‌తో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభమవుతుంది. అభ్యర్థి ప్లేస్‌మెంట్ పొందడంతో శిక్షణ ముగుస్తుంది. శిక్షణా కార్యక్రమాల అమలును బట్టి శిక్షణ విలువ లెక్కించబడుతుంది. ప్రవేశానికి ముందు దశలో తగిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. వారి అభిరుచికి అనుగుణంగా కోర్సును ఎంపిక చేసుకునేలా సూచనలు ఇస్తారు. నమోదు విధానం, శిక్షణా కార్యక్రమాల ఫలితాలపై శిక్షకులకు సరైన అవగాహన ఉండాలి. కోర్సు పాఠ్యాంశాలు, శిక్షకుల నైపుణ్యం, మౌలిక సదుపాయాలను బట్టి ప్రాథమిక శిక్షణ విలువ అంచనా వేయబడుతుంది. శిక్షణ పూర్తైన తరువాత కూడా శిక్షకులు అభ్యర్థులను ప్రోత్సహించాలి. రెజ్యూమె తయారీ, ఇంటర్వ్యూలకు తగిన సలహాలు సూచనలు అందించాలి. ఈ కార్యక్రమంలో తరువాత దశ ప్లేస్‌మెంట్. ఈ దశ చాలా కీలకమైంది. శిక్షణ ఫలితాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ప్లేస్‌మెంట్ తర్వాత అక్కడ అభ్యర్థులకున్న సమస్యలు గుర్తించాలి. తగిన సలహాలు, సూచనలు అందించి ఉద్యోగాల్లో స్థిరపడేలా వారిని ప్రోత్సహించాలి. ఇలా పోస్ట్-ప్లేస్‌మెంట్ దశతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ముగుస్తుంది.

| | |
|---|---|
| **చేరికకు ముందు** | 1. డిమాండ్ ఉన్న కోర్సులను రూపకల్పన చేసేందుకు మార్కెట్ సర్వే నిర్వహించడం. 2. తగిన అర్హత కలిగిన అభ్యర్థుల ఎంపికయ్యేలా చూడడం. 3. అభ్యర్థుల సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడం. 4. అభ్యర్థుల నైపుణ్యాలు, విజ్ఞానం, దృక్పథం, అభిరుచులు అర్థం చేసుకుని వారు తగిన కోర్సులను ఎంపిక చేసుకోవడంలో సహకరించడం. 5. శిక్షణ ఫలితాలను, అభ్యర్థుల బాధ్యతలను తెలియజేయడం. 6. ఉపాధి కల్పన అనంతరం పని విధానం గురించి వారికి వివరించడం |
| **శిక్షణ** | 1. నేర్చుకునే అవకాశాలు, సౌలభ్యం, శిక్షణ నాణ్యత విషయంలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండేలా చూడటం. 2. కోర్సుల నిర్మాణం, లక్ష్యం, సంపూర్ణంగా ఉన్నాయా లేదా, కాలానుగుణంగా ఉన్నాయా, వాటిని ఏ విధంగా బోధించాలో పరిశీలించడం. 3. శిక్షకులకు తగిన విషయ పరిజ్ఞానం, సులభంగా బోధించే సామర్థ్యం ఉందా గమనించడం. 4. విషయ పరిజ్ఞానంతో పాటు భావవ్యక్తీకరణ, సంభాషణా నైపుణ్యాలను పెంపొందించడం, వ్యక్తిత్వ వికాస శిక్షణ |
| **ప్లేస్‌మెంట్‌కు ముందు** | 1. పారిశ్రామికవేత్తలను శిక్షణా సంస్థలకు ఆహ్వానించి వారితో శిక్షణ పొందుతున్న వారు వారితో సంభాషించేలా చేయడం. 2. పారిశ్రామికవేత్తలకు శిక్షణ గురించి సమాచారం తెలియజేసి వారి సంస్థల్లో ఉద్యోగ అవకాశాల గురించి విచారించడం. 3. అభ్యర్థులు రెజ్యూమె తయారు చేసుకోవడంలో సహకరించడం 4. ఇంటర్వ్యూ కోసం సిద్ధమవుతున్నవారికి మార్గనిర్దేశం చేయండి. ఉద్యోగావకాశాల సమాచారం అందుబాటులో ఉంచడం |
| **ప్లేస్‌మెంట్** | 1. ప్లేస్‌మెంట్‌ల కొరకు ప్లేస్‌మెంట్ ఈవెంట్‌లను నిర్వహించడం, పారిశ్రామికవేత్తలను శిక్షణా కేంద్రాలకు ఆహ్వానించి వారిని అభ్యర్థులు కలిసేలా చేయడం, వివిధ శాఖలు, పరిశ్రమలకు చెందిన అధికారులతో సూచనలు ఇప్పించడం, అభ్యర్థులతో సమిష్టి సంఘాలు ఏర్పాటు చేయడం, ఎంటర్‌ప్రెన్యూర్‌లను కలవడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, బ్యాంకులు, సంక్షేమ శాఖలతో సంబంధాలు ఏర్పాటు చేయడంలాంటి బహుముఖ వ్యూహాలు రూపొందించడం. 2. అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ ఈవెంట్‌లను నిర్వహించడం. 3. ప్లేస్‌మెంట్ ఈవెంట్లకు లాజిస్టిక్, ఇతర సహకారాన్ని అందించడం. 4. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను బట్టి ప్లేస్‌మెంట్ ఈవెంట్లు ఎలా ఉన్నాయో అంచనా వేయడం |
| **ప్లేస్‌మెంట్ తర్వాత** | 1. ప్లేస్‌మెంట్‌లపై అభ్యర్థులు సంతృప్తిగా ఉన్నారా లేదా అన్నది పరిశీలించడం. 2. ప్లేస్‌మెంట్ అనంతరం సర్వే నిర్వహించి, శిక్షణ అందించే వారు అభ్యర్థులు ప్లేస్‌మెంట్ వాతావరణానికి అలవాటు పడేలా, అవసరాలకు తగినట్లుగా తీర్చిదిద్దేలా చూడడం. 3. ఉమ్మడి నెట్‌వర్క్‌ల ద్వారా శిక్షకులకు లాజిస్టిక్ సహకారాన్ని అందించడం. 4. అభ్యర్థుల పెర్‌ఫామెన్స్‌ను చూసి, వారు తమ వృత్తిలో ఎదుగుదలకు వారికి సూచనలు ఇవ్వడం |




నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అనేది చాలా కీలకమైంది. శిక్షణ పొందిన వారిలో ఎంత మంది ఉద్యోగాలు సంపాదించారు, ఎంత మంది పారిశ్రామికవేత్తలుగా మారారు, ఎంతమంది ఉద్యోగాల్లో స్థిరపడ్డారు అనే అంశాలపై మొత్తం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమ ఫలితం ఆధారపడి ఉంటుంది. బహుళ నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు యజమానులు ఆసక్తి చూపుతారు. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, పరిస్థితులకు అనుగుణంగా సానుకూల దృక్పథం, చిత్తశుద్ధి, నేర్చుకునే తత్త్వం, తార్కిక శక్తి వంటి పలు రకాల నైపుణ్యాలను అభ్యర్థులు అలవరుచుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థుల నైపుణ్యత, చిత్తశుద్ధి, విలువలు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలకు యజమానులు పెద్దపీట వేస్తున్నారని దేశవ్యాప్తంగా 5 లక్షల 20 వేల మందిని ఇంటర్వ్యూ చేసిన వెల్‌బాక్స్ ఎంప్లాయబిలిటీ స్కిల్ టెస్ట్ (WEST) ఇండియా స్కిల్ రిపోర్టు 2016 స్పష్టం చేస్తోంది. అభ్యర్థుల వైఖరి, నైపుణ్యాలే యాజమానుల ప్రాధమ్యాలుగా ఉన్నాయని ఈ నివేదికను బట్టి అర్థమవుతోంది.

ప్లేస్‌మెంట్ సంపాదించడంలో అందుబాటులో ఉన్న ఉద్యోగాలను గుర్తించడం కీలక అంశం. కన్సల్టెన్సీలు, జాబ్ పోర్టల్స్, ఇంటర్నల్ రిఫరెల్, మొబైల్ రిక్రూట్‌మెంట్, ఉద్యోగమేళాలు, కంపెనీ వెబ్‌సైట్స్, సోషల్ మీడియా వంటి పలు ఉపాధి మార్గాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఎక్కువ శాతం ఉద్యోగాలు ఇంటర్నల్ రిఫరెల్, జాబ్ పోర్టల్స్, కన్సల్టెన్సీలు, సోషల్ మీడియా ద్వారా ఉద్యోగాలు లభిస్తున్నాయి. క్యాంపస్ సెలక్షన్స్ ఉపాధికి ప్రధాన మార్గంగా ఉపయోగపడుతున్నాయి.

**సమస్యలు, పరిష్కారాలు:**

భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి అవగాహన, దృక్పథం, నాణ్యత, ఖర్చు మరియు పరిమాణానికి సంబంధించి పలు రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. తగిన ఫలితాలు సాధించాలంటే ఇప్పుడున్న భౌతిక, మానవ వనరులు ఏ మాత్రమూ సరిపోవు. నైపుణాభివృద్ధిలో మానవ వనరులు అనేవి చాలా ముఖ్యమైనవి. ఉదా: ఐటిఐలలో 1.7 మిలియన్ల అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు దాదాపు 85 వేలమంది శిక్షకులు కావాలి. కాని ప్రస్తుతం 4,438 మంది మాత్రమే ఉన్నారు.




నైపుణ్యాభివృద్ధిలో అవగాహన లోపం తీవ్రమైన సమస్యగా మారింది. చాలా మంది అభ్యర్థులకు వివిధ రకాల కోర్సులు, అవకాశాలపై అవగాహన ఉండడం లేదు. ఉన్నత విద్య తమకు సాధ్యం కాదని గుర్తించిన తర్వాతే చివరి అవకాశంగా చాలా మంది అభ్యర్థులు నైపుణ్యాభివృద్ధిని ఎంచుకుంటున్నారు. వాస్తవానికి కొన్ని కోర్సులకు డిమాండ్ ఉన్నా. వాటిని ప్రాధాన్యత లేనివిగా

భావిస్తూ వాటిలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉదాహరణకు నిర్మాణ రంగ నైపుణ్యాలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నా, ఆ రంగానికి చెందిన కోర్సుల్లో చేరడానికి అభ్యర్థులు అయిష్టత కనబరుస్తున్నారు.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ, పబ్లిక్-ప్రైవేటు వెంచర్లపై ఆధారపడతాయి. నైపుణ్యాభివృద్ధికి భారీ పెట్టుబడులు అవసరమవుతాయని, ఫలితాలు తక్కువగా ఉంటాయని, సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందనే భావన ఉంది. ఈ తలంపుతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు నైపుణ్యాభివృద్ధిలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడం లేదు. అంతే కాదు - పారిశ్రామిక రంగ అంచనాలకు, శిక్షణా కేంద్రాల ప్రదర్శనకు మధ్య అంతరం ఏర్పడింది. శిక్షణలో నాణ్యతా లోపం మరో ప్రధాన సమస్య. మౌలిక సదుపాయాల నాణ్యత, శిక్షకుల నైపుణ్యం మరియు పరిజ్ఞానం, పాఠ్యాంశాలు తదితర అంశాలపై శిక్షణ నాణ్యత ఆధారపడి ఉంటుంది. నైపుణ్యాభివృద్ధిలో శిక్షకుల నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకోవడంపై దృష్టి సారించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో లింగ వివక్ష కూడా కనిపిస్తోంది. మహిళలు సైన్స్, సెక్రటేరియల్ నైపుణ్యాలకే పరిమితమవుతున్నారు. పారిశ్రామిక నైపుణ్య కోర్సులను పురుషులు ఎక్కువగా ఎంచుకుంటున్నారు.

ఉద్యోగాలను మధ్యలోనే వదిలేయడం నైపుణ్యాభివృద్ధిలో మరో ముఖ్యమైన అంశం. సుమారు 33 శాతం మంది అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరడం లేదు లేదా చేరిన నెల రోజుల్లోనే ఉద్యోగాలు మానివేయడం జరుగుతోంది.

నైపుణ్యాభివృద్ధితో ప్రస్తుతం తమకున్న నైపుణ్యాలు, విజ్ఞానం వల్లే మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని అభ్యర్థులు కలలు కంటున్నారు. ఐతే ప్లేస్‌మెంట్ సమయంలో యజమాన్యాలు ఇచ్చే హామీలకు, ఉద్యోగంలో చేరాక అక్కడున్న పరిస్థితులు భిన్నంగా ఉండడంతో అభ్యర్థులు ఉద్యోగాలను మధ్యలోనే వదిలేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో తక్కువ వేతనాలు ఉన్న అభ్యర్థులు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారు. చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం తమ స్వస్థలాలను వదిలిపెట్టి సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి ఉంటుంది.

నైపుణ్యాభివృదిలో భాగంగా ప్రభుత్వం కొత్త ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు, వాటిని అప్‌గ్రేడ్ చేయడం, వృత్తి విద్య పాఠశాలలను 9,500 నుంచి 20 వేలకు పెంచడం, 600 RUDSETIల స్థాపన, నైపుణ్యాభివృద్ధి నెట్‌వర్క్‌ను విస్తృతపరచడం, వృత్తి విద్యా సంస్థలను సర్వీస్ ట్యాక్స్ నుంచి మినహాయిండం వంటి కీలక కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. అసంఘటిత రంగాల్లో శిక్షణ అవసరాలు చాలా వైవిధ్యమైనవిగా మరియు బహుముఖంగా ఉంటున్నాయి.

నైపుణ్యాభివృద్ధి అనేది ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడానికి, సమిష్టి సంఘాలు లేదా ప్రాసెసింగ్ సెంటర్లలో ప్లేస్‌మెంట్ బదులుగా ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుంది. నైపుణ్యాభివృద్ధిలో విలువ గొలుసుపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, ప్లేస్‌మెంట్ అనంతర సహకారం ఆశించేవారికి, పరిశ్రమలు స్థాపించాలనుకునేవారికి సహకరించేలా మానవ వనరులను సమీకరించాలి. ✷

## వ్యాపారం

**వ్యక్తిగత**



పూదీన రసం అమ్మకం

**సమిష్టి**



ESHG ద్వారా కిరాణా సామాగ్రిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడం

# బోనస్ చెల్లింపు (సవరణ) చట్టం, 2015

బోనస్ చెల్లింపు (సవరణ) చట్టం, 2015కు పార్లమెంట్ జనవరి 8, 2016న ఆమోదం తెలిపింది. బోనస్ చట్టం అని కూడా పిలువబడే ఈ చట్టానికి కొన్ని కీలకమైన సవరణలు చేశారు. 1965కు చెందిన ఈ చట్టం ప్రకారం గతంలో కొన్ని పరిశ్రమలకు చెందిన వ్యక్తులకు లాభాల ఆధారంగా లేదా ఉత్పత్తి లేదా ఉత్పాదకత లేదా వాటితో సంబంధమున్న వాటి ఆధారంగా బోనస్ చెల్లించేవారు. ఇది మొత్తం భారతదేశమంతటికీ వర్తించేది. ఒక ఆర్థిక సంవత్సరంలోని ఏ రోజైనా 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు ఉద్యోగులుగా ఉన్న ప్రతి ఫ్యాక్టరీ లేదా సంస్థకు ఈ చట్టం వర్తిస్తుంది.




ఈ చట్టంలోని కీలక సవరణలు:

ఎ) బోనస్‌కు అర్హత పొందే వేతనాన్ని సవరించారు. గతంలో వేతన పరిమితి రూ. 10,000 ఉండగా, దానిని రూ. 12,000కు పెంచడంతో దీని వల్ల మరింత ఎక్కువ మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.

బి) బోనస్ లెక్కింపుకు గరిష్ట పరిమితిలో మార్పు. గతంలో చెల్లించే గరిష్ట బోనస్ నెలకు రూ. 3,500లో 20% మరియు కనీస బోనస్ నెలకు రూ. 3,500పై 8.55% లేదా రూ. 100, రెంటిలో ఏది ఎక్కువైతే అది. ఇప్పుడు సీలింగ్ లెక్కింపును రూ. 3,500 నుంచి రూ. 7,000కు లేదా ఆ ఉద్యోగానికి ప్రభుత్వం పేర్కొన్న కనీస వేతనం, రెంటిలో ఏది ఎక్కువైతే అది, దాని ప్రకారం చెల్లిస్తారు. అందువల్ల, బోనస్ చెల్లింపులు కనీస వేతనం మీద ఆధారపడి, సంస్థ లాభాలను బట్టి రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ పెరిగే అవకాశముంది.

సి) దీన్ని గడిచిపోయిన కాలానికి కూడా వర్తింపజేస్తూ ఏప్రిల్ 1, 2014 నుంచి అమలులోకి వచ్చేలా ఆమోదించారు.

ఈ బోనస్ చట్టం 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు కలిగిన ప్రతి ఫ్యాక్టరీ లేదా సంస్థకు వర్తిస్తుంది. కంపెనీలు ఇచ్చే ఇతర సామర్థ్యంతో ముడిపడిన ప్రోత్సాహకాల మాదిరి కాకుండా, ఈ బోనస్ ఉద్యోగి సామర్థ్యం మీద ఆధారపడి ఉండదు. వేతన పరిమితి (రూ. 21,000కు సవరించడమైనది) వరకు వేతనాన్ని ఆర్జించే ఉద్యోగులు మరియు ఆ సంస్థలో ఒక ఏడాదిలో 30 పనిదినాలకన్నా ఎక్కువ రోజులు పని చేసిన ఉద్యోగులంతా ఈ చట్టప్రకారం బోనస్ పొందడానికి అర్హులు.

ఈ చట్టం పలు సంస్థలు, మరీ ప్రత్యేకించి మధ్య, చిన్న పరిశ్రమలపై ఆర్థికంగా చెప్పుకోదగ్గ ప్రభావం చూపుతుంది. బోనస్ చట్టం అమలు చేయడంలో అనేక సవాళ్లు ఎదురయ్యే అవకాశముంది.

మొదటగా, ఈ చట్టంలో వేతనానికి ఒక ప్రత్యేక నిర్వచనం ఇచ్చారు. దీనిలో ఉద్యోగి జీతంలో గ్యారంటీగా ఉండే అన్ని విభాగాలు ఉంటాయి. అది కాకుండా కొన్ని అలవెన్స్, మినహాయింపులను జీతం నుంచి పక్కన పెడతారు. ప్రస్తుతం అన్ని సంస్థలు అమలు చేస్తున్న వేతన విధానం చాలా క్లిష్టంగా ఉంటూ, దానిలో అనేక అలవెన్సులు, ప్రోత్సాహకాలు ఉండడం వల్ల, పెంచిన వేతన పరిమితితో, యజమానులు బోనస్ లెక్కింపు కొరకు వేతనంలోని ఏ భాగాన్ని బోనస్ లెక్కించడానికి తీసుకోవాలి అనేది తేల్చడం కొంచెం కష్టమే. అందుకోసం వేతనంపై కొంచెం సుదీర్ఘ సమీక్ష చేశాకే, ఏయే ఉద్యోగులు బోనస్‌కు అర్హులు అన్నది తేల్చగలరు.

రెండోది – బోనస్ చెల్లింపుల నిమిత్తం కనీస వేతనచట్టం ప్రకారం కనీస వేతనాన్ని పేర్కొనడం కూడా కంపెనీలకు ఒక కొత్త సమస్యను కొనితెచ్చింది. ఎందుకంటే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ షెడ్యూల్డ్ ఉద్యోగులకు, మళ్లీ ఒకే షెడ్యూల్‌లోని వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు వేర్వేరు కనీస వేతనాలను నోటిఫై చేసి ఉంటుంది. అందువల్ల యజమానులు బోనస్ చెల్లింపు విషయంలో వివిధ కేటగిరీల ఉద్యోగుల వేతనాలపై ఒక అంచనాకు రావాల్సి ఉంటుంది.

ఈ సమస్యలో ముఖ్యమైన అంశం – ఒకే సంస్థకు అనేక రాష్ట్రాలలో కార్యాలయాలుంటే, యజమాన్యాలు బోనస్ చెల్లింపుపై మల్లగుల్లాలు పడాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఒకే షెడ్యూల్‌లోని ఉద్యోగికి ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వేతనాలు మారుతూ ఉంటాయి. అందువల్ల బోనస్‌లో మార్పు చాలా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మరో సవాలు ఏమంటే – దీనిలో కనీస వేతనాన్ని ప్రస్తావించడం వల్ల, బోనస్ మొత్తాన్ని లెక్కించడం మరికొంత కష్టమవుతుంది. అనేక కంపెనీలు, మరీ ప్రత్యేకించి బహుళ జాతి కంపెనీలు, గరిష్ట బోనస్‌ను లెక్కించి, దానిని ఉద్యోగులకు నెల జీతంతో పాటు చెల్లించే అలవాటుంది. ఇక్కడ కనీస వేతన ప్రస్తావన ఉండదు. కనీస వేతనాన్ని ఏడాదికి ఒకసారో, రెండుసార్లో అప్‌డేట్ చేస్తారు. ఇలాంటి సందర్భాలలో బోనస్ చట్టం కింద గరిష్ట బోనస్‌ను లెక్కించడం కష్టమవుతుంది.

ఆ ఆర్థిక సంవత్సరానికి ఎంత సర్‌ప్లస్ కేటాయించాలో కంపెనీలు నిర్ణయించుకోవాల్సి ఉండడం వల్ల బోనస్‌ను గడిచిపోయిన కాలానికీ చెల్లించడంలో పలు సమస్యలు ఎదురవుతాయి. దీని వల్ల కంపెనీలపై అదనపు భారం పడడమే కాకుండా, యజమానులకు అకౌంటింగ్ విషయంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి. కొన్ని సందర్భాలలో ఉద్యోగుల రికవరీకి సంబంధించి సమస్యలు కూడా ఉండవచ్చు. అందువల్ల ఈ చట్టాన్ని అమలు చేయడానికి కొంచెం సమయం పట్టవచ్చు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, పరిశ్రమల విషయంలో దీనిని అమలు చేయడం మరీ కష్టంగా కనిపిస్తోంది. ✷

# నిదానమే ప్రదానం...



అనగా అనగా ఒక ఊళ్ళో బ్రాహ్మణ దంపతులుండేవారు. వాళ్ళకు పిల్లలు లేరు. అందువల్ల ఆ భార్యాభర్తలిద్దరూ బాధపడి చివరికొక ముంగిసను తెచ్చి పెంచుకున్నారు. ఆ ముంగిస వాళ్ళకెంతో మచ్చికయి ఇంట్లో పసిపిల్లవానిలా తిరుగుతుండేది. కొంతకాలం అయ్యేసరికి ఆ దంపతులకు వాళ్ళకో చిన్న పాపాయి పుట్టింది. దీంతో ఆ దంపతులతో పాటు ఆ ముంగిస కూడా ఎంతో ఆనందపడింది.

లేక లేక పుట్టిన ఆ పాపాయిని వాళ్ళు ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. ముంగిస కూడా ఆ పాపాయితో ఆడుకుంటుండేది.

ఒక రోజున ఆ పాప అమ్మ ఏటికి నీళ్ళ కొరకు బయలుదేరింది. పాప అప్పుడు హాయిగా నిద్రపోతున్నది. ముంగిసను పిలిచి ఆ అమ్మ, పాపకు కాపలాపెట్టి నీళ్ళకు బయలుదేరింది. ముంగిస ఆ ఉయ్యాల చుట్టూ తిరుగుతూ గంతులేస్తూ పాపనే చూస్తూ, పాప ఎప్పుడు లేస్తుందా, ఎప్పుడు ఆడుకుందామా అని ఆలోచిస్తూ కాపలా కాస్తున్నది. కొంతసేపటికి ఒక పాము ఇంటి దూలం నుండి ఉయ్యాల గొలుసు మీదకు ప్రాకి గొలుసు గుండా ఉయ్యాలలోకి వస్తుండటం ముంగిస చూసింది. పాము పరమ దుర్మార్గురాలని, విష జంతువుని ముంగిసకు తెలుసు, అందువల్ల పాపకు ఏమైనా అపకారం చేస్తుందేమోనని హడలిపోయింది. ఆలోచిస్తూ కూర్చుంటే లాభం లేదని వెంటనే ఉయ్యాలలోనికి గెంతి ముంగిస గొలుసుల నుండి వస్తున్న పాము నెదుర్కొంది. హోరా హోరిగా దానితో పోరాడింది. ఎలాగైతేనేం దాన్ని ముక్కలు ముక్కలు కొరికి చంపేసింది. పాపకు ప్రమాదం తప్పింది.

పాపను రక్షించానన్న ఆనందంతో ముంగిస పాప అమ్మకోసం వాకిట్లోకి వెళ్ళి ఎదురు చూస్తోంది. అంతలో ఆమె భుజాన బిందెనెత్తుకొని ఆ ఇంటికి వచ్చింది. ముంగిస ఆమె కాళ్ళలో ఎంతో ఆనందంగా దూరింది. తన కాళ్ళలోకి అడ్డుపడుతున్న ముంగిసను చూసింది. అప్పుడు, దాని నోరంతా రక్తంతో తడిసి ఉంది. పాపను కరిచేసుంటుంది. అదే ఆ రక్తమంతా అని అనుకున్నది. ఎర్రగా ఉండటం చూచింది. ఆమె గుండెలు గుభేలుమన్నాయి. ఆమెకెంతో కోపం వచ్చింది. దాంతో వాకిట్లోగల ఒక కర్రను తీసుకొని కోపం తీరా ముంగిసను కొట్టి చంపింది.

దాన్నలా చంపేసి ఆబరగా లోపలకు పరుగెత్తుతూ వెళ్ళింది. పాపను చూచుకునేటందుకు. ఆ సమయంలో ఆ పాప చిరునవ్వులొలికిస్తూ ఉయ్యాలలో ఆడుకుంటుంది. అప్పుడే, ఆ ఉయ్యాలలో పాము ముక్కలు ముక్కలై పడి ఉండటం చూచింది. జరిగిందేమిటో ఆమెకు అర్థమైంది. తన బిడ్డ ప్రాణాలు కాపాడిన ఉపకారిని తాను చంపేసిన పాపాత్మురాలినని ఎంతగానో బాధపడింది. తొందరపడకుండా నిదానంగా ఆలోచిస్తే ఈ దారుణం జరిగేది కాదని బాధపడింది. ఆవేశంతో ఉపకారికి అపకారం చేసాను. ఏ పనైనా నిదానంగా ఆలోచించి చెయ్యాలి అని బాధపడింది. ✸

## వ్యాపారం

**సామాజిక**



హెల్పేజ్ ఇండియా ద్వారా నేత్ర వైద్య శిబిరం




జులై 28,
ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

## పుస్తకాలు

**క్లాసిక్ పుస్తకం**

### బియాండ్ కల్చర్

రచయిత – ఎడ్వర్డ్ టి. హాల్




రచయిత ఈ పుస్తకంలో సంస్కృతి ఎలా ఏర్పడింది? ఎలా నిర్వహించ బడుతుంది. ప్రపంచ దృష్టికోణాన్ని ఎలా రూపుదిద్దుకొనేలా చేసిందని తెలుపుతుంది. సంస్కృతి తన ఆచారాలను, భాషా చరిత్రను ఏవిధంగా ప్రభావితం చేసిందని ఇందులో వివరణాత్మకంగా తెలుపుతుంది.

ఈ పుస్తకంలో సంస్కృతి మానవులతో ఏవిధంగా మమేకమైంది. మనతో ఎట్లా ఉండగలుగుతుంది. ఏవిధంగా మనల్ని ముందుకు నడిపిస్తుంది. సంస్కృతి యొక్క నిర్ణయాత్మక పాత్రను తెలుపుతుంది.

ఈ పుస్తకం ప్రజలు వివిధ రకాల సంస్కృతులు, కులాలు, జాతులు, జాతీయతలను చుట్టు ఉన్న ప్రపంచంలో అర్థం చేసుకున్న క్రమంలో ఏవిధంగా ప్రభావితం అవుతుందో తెలిపే ప్రయత్నం చేసింది. ఈ పుస్తకం చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకునేక్రమంలో వివిధ రకాల సమస్యలను, ముఖ్యమైన విషయాలను వివరణాత్మకంగా వివరించింది.

ఇది మానవ పరివర్తన ఏవిధంగా ప్రభావితం చేసింది. సంస్కృతికి సంబంధించిన అధికంగా మరియు తక్కువ ఉన్న విషయాలపట్ల తేడాలను, అలాగే భాష, మాటతీరు, కమ్యూనికేషన్‌పై ఏవిధంగా ప్రభావితం చేయగలుగుతుందో వివరించింది.

ఈ పుస్తకం ప్రాథమికంగా మానవునికి సంబంధించిన వివిధ విషయాలను అనగా సంస్కృతిపట్ల ఉండే వివిధ అభిప్రాయాలు, సంస్కృతిలో దాగి ఉన్న విషయాలు, వివిధ పద్ధతులు, సంస్కృతి మానవ విస్తరణ, స్థిరత్వం, ఉద్యమం, సంస్కృతి యొక్క చర్యలు, ఊహ, ధారణ మొ.వి. వివరిస్తుంది.

ప్రపంచంలో అనేక రకాలైన సంస్కృతులు కలవు. ప్రతి సంస్కృతి తనకంటు ప్రత్యేక విలువలు, నైతికతతో ఇంకొక సంస్కృతితో విభేదిస్తూ ఉంటుంది. సాధారణంగా మనం మన చుట్టూ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా రకరకాలైన పద్ధతులను వాడుతుంటాము. అనుకూలంగా లేకపోతే వాటిని వ్యతిరేకిస్తాము. అందువల్ల మన చుట్టూ ఉండే ప్రపంచ పరిసరాలకు అనుగుణంగా ఉండే వాటిని మనం అర్థం చేసుకొని మనం నూతన పద్ధతులను, విధానాలను పాటిస్తూ ఎలా ముందుకు వెళ్ళాలని తెలుపుతుంది. ఈ పుస్తకం మానవజాతి సంబంధాలను ఆలోచనలు, సంస్థలు, సమూహాలకు గల తత్సంబంధాలను అర్థం చేసుకొని సంస్కృతిని ముందుకు తీసుకెళ్ళే క్రమంలో గల విషయాలను తెలపటంలో మంచి పుస్తకమని చెప్పవచ్చు. ✷

**లేటెస్ట్ పుస్తకం**

### డిజైన్ ఫర్ హౌ పీపుల్ లెర్న్

రచయిత – జూలీ డిర్క్‌సన్




ఈ పుస్తకం అభ్యసనానికి సంబంధించి ముఖ్యమైన సూత్రాలను ఎలా ఉపయోగించుకోవాలి. స్మృతి, ధారణ ద్వారా ప్రేక్షకులు/విద్యార్థులకు ఏ విధంగా నైపుణ్యాలను విజ్ఞానంను పెంపొందించవచ్చని తెలుపుతుంది. అభ్యసనం పొందేక్రమంలో దృశ్యరూపకాల ప్రాముఖ్యత, బలమైన పద్ధతులు (కాంక్రీట్ మెథడ్స్), ఉదాహరణలను గూర్చి ఈ పుస్తకం ఉద్ఘాటించింది. అంతేగాకుండా అభ్యసన మౌలిక సూత్రాలు, డిజైనింగ్ పద్ధతుల వల్ల ప్రేక్షకులు/విద్యార్థులకు అభ్యసనం ఏవిధంగా అభివృద్ధి జరుగుతుందో తెలుపుతుంది. నైపుణ్యాలను, విజ్ఞానం గుర్తించేక్రమంలో గల లోపాలు, వాటి పరిష్కారాలను తెలుపుతుంది. ఇది 9 రకాల సూచనలు అందించింది. అవి: 1. ఎక్కడ ప్రారంభించాలి, 2. అభ్యాసకులు ఎవరు? 3. లక్ష్యం ఏమిటి, 4. ఎలా గుర్తించుకోవాలి, 5. విద్యార్థులు/ప్రేక్షకులకు ధారణ ఎలా కల్పించాలి, 6. విజ్ఞానం కొరకు డిజైన్ రూపొందించాలి, 7. నైపుణ్యాల కొరకు డిజైన్ చేయడం, 8. ప్రేరణ కొరకు డిజైన్ చేయడం, 9. పర్యావరణం కొరకు డిజైన్. అభ్యసన కార్యక్రమాలను నేర్చుకొనే క్రమంలో రిసోర్స్‌పర్సన్స్‌కు మంచి పుస్తకం అని చెప్పవచ్చు. ✷

**లేటెస్ట్ పుస్తకం**

### ది లర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్

రచయిత – ట్రిసియా ఎమర్సన్ మరియు మేరీ స్టీవార్ట్




ఈ పుస్తకం అభ్యసనం మరియు అభివృద్ధి నేర్చుకునే ప్రయత్నంలో నిపుణుల అవసరాల మేరకు సులభమైన ఆలోచనలు, సిద్ధాంతాలు ఏ విధంగా వివరించవచ్చో ఇందులో తెలుపుతుంది.

ఈ పుస్తకంలో అంశాలు చిన్న చిన్న అధ్యాయాల రూపంలో, ప్రశ్న–జవాబు రూపంలో వివరించింది. అవి: 1. ఆటలవలె అభ్యాసం ఎందుకు నేర్చుకోవాలి. 2. మీ పనిని మీ ఆర్గనైజేషన్ వ్యతిరేకిస్తుందా? 3. శిక్షణ కార్యక్రమాలు మరియు దాని ప్రభావం మిమ్మల్ని నిజంగా కొలవగలదా? 4. శిక్షణ ముగిసిన తరువాత అభ్యసనం ప్రారంభమవుతుందని, మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

ఈ పుస్తకంలో ప్రతి అధ్యాయంలో వివిధ విషయాలకు సంబంధించి సమాచారంను, సూచనలను, సాధనాలను శిక్షకులకు అందిస్తుంది. ఇది అభ్యసన సూత్రాలకు చక్కని ఉదాహరణలలో అందించిన ఒక మంచి పుస్తకం. ఇది పాఠకులకు ఎంతగానో ఉపయుక్తకరంగా ఉంటుంది. ✷

**ఈ-వనరులు**

**విలువ గొలుసు** – http://www.aksharakriti.org/magazines/doc_download/555-dairy-vca-panchalingala-ap
**ఉపరంగం** – http://www.cgsird.gov.in/CG_Bamboo%20Subsector%20Study%20Report%20by%20HVR.pdf
**ఈ-పుస్తకం** – https://monoskop.org/images/6/60/Hall_Edward_T_Beyond_Culture.pdf
**వీడియో** – https://www.youtube.com/watch?v=SvM4BlkTLaU

**అనుబంధాలు**

**బృహత్ ప్రయత్నం** : http://aksharakriti.org/magazines/doc_download/562-jeevanopadhulubaif-july-2016
**క్షేత్రం** : http://aksharakriti.org/magazines/doc_download/561-jeevanopadhulukshetramvindhya-range-july-2016
**లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్ నోట్స్** : http://www.aksharakriti.org/magazines/doc_download/559-supplement-livelihoods-management-note-july-2016

**ఈ-కోర్సు**

**ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 318 – 336**
http://www.aksharakriti.org/magazines/doc_download/556-e-coursejuly-2016-capsule-no-318-336

## 'యోగ'క్షేమం

*వైద్యుల దినోత్సవం! మండేలా దినోత్సవం! జనాభా దినోత్సవం!*
*సహకార సంఘాల దినోత్సవం! గురుపూర్ణిమ!*

మన జీవితాల్లో వెలుగు నింపడానికి సహాయపడుతున్న గురువులకు కృతజ్ఞులమై ఉందాం.

UNDP-NRLMతో నా పదవీకాలం జులై 1, 2016తో ముగిసింది. NRLMతో నా ప్రయాణం 2010లో ఒక చిన్న బొట్టుగా, ఒక అమలు చేయదగ్గ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం అనే పనితో ప్రారంభమైంది. అది ఎంత అద్భుత ప్రయాణం! ఒక జీవనోపాధుల, పేదరిక నిర్మూలన, అభివృద్ధి జీవన కార్యకర్తకు అది ఒక రోలర్‌కోస్టర్‌లాంటి ప్రయాణం. ఆ ఫ్రేమ్‌వర్క్‌ను డిసెంబర్, 2010లో ఆమోదించడం జరిగింది. NRLMను కూడా జూన్, 2011లో లాంఛనంగా ప్రారంభించారు. అదే సమయంలో NRLMపై ప్రణాళికా సంఘం వర్కింగ్ గ్రూప్‌ను మార్చి, 2011లో ఏర్పాటు చేశారు. నేను ఆ వర్కింగ్ గ్రూప్‌కు యాంకర్‌గా సహాయపడ్డాను. నవంబర్, 2011లో దానిని ప్రతిపాదించడం, వెంటనే ఆమోదించడం జరిగింది. NRLM కెపాసిటీ బిల్డింగ్ లీడ్‌గా,UNDP/NRLMతో నా పూర్తిస్థాయి పదవీకాలం 2012 నుంచి ప్రారంభమైంది.

NRLM (SRLMలు మరియు కమ్యూనిటీ) సామర్థ్యాన్ని పెంపొందించమని, మిషన్ డైరెక్టర్‌ను బలోపేతం చేయయని దాని లక్ష్యాలను మాకు చాలా తక్కువ మాటల్లో చెప్పారు. అంటే – టీమ్‌ను తయారు చేసుకోవడం; NRLMలో మానవ వనరులను పెంచుకోవడం; NMMU/NRLPSలో విధానాలు, పద్ధతుల నిర్మాణంలో సహకరించడం; పైస్థాయి వారితో సమన్వయం, రాష్ట్రాలతో సహకారంలో సమన్వయం; NROలతో కలిసి పని చేయడం; CBAలు; NRLM సెల్స్; రిసోర్స్ పర్సన్స్ మొ.వి. అంటే – నేర్చుకొనేందుకు వేదికలు/ఫోరమ్‌లు– రైట్‌షాప్స్ సృష్టించడం. అంటే – వార్షిక ప్రణాళికలు తయారు చేయడం, అంచనా వేయడం, సహకరించడం/అమలు జరిగేట్లు చూడడం. అంటే – మన పునాదిని మరింత విస్తరించుకోవడం, మరింత వేగవంతమైన, లోతైన సమ్మిళితం, సంతృప్తి, సార్వత్రీకరణ/ప్రధాన స్రవంతిలో కలపడం. దానిలో భాగంగా మానవ వనరుల సమర్థ వినియోగం, వారు ప్రజల్లో మమేకమయ్యేట్లు చేయడం. దాని అర్థం మిషన్‌ను పూర్తిగా కమ్యూనిటీ తన చేతుల్లోకి తీసుకోవడం. దాని అర్థం కమ్యూనిటీ సంస్థలు, మిషన్ యూనిట్లు ఒక విజన్‌ను కలిగి, ఆ మిషన్ కొరకు పని చేయడం. దేశ ప్రజలంతా ఒక ప్రజా ఉద్యమంగా రూపొందడంలో మేం దాదాపు అక్కడికి చేరుకున్నాం. జాతీయ రిసోర్స్ గ్రూప్, రాష్ట్ర స్థాయిలో వేయికి పైగా రిసోర్స్ పర్సన్స్, బ్లాక్‌లలో లక్షమందికి పైగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ అంతా కలిసి దాదాపు మా లక్ష్యాలను సాధించామనే భావిస్తున్నాం. బహుశా ఇప్పటి నుంచి మరో 3 నెలల్లో కావచ్చు. ఇప్పటికే మేం 3 వేలకు పైగా బ్లాకులలో ఉన్నాం. మరో రెండేళ్లలో అన్ని బ్లాకులకు విస్తరిస్తామని భావిస్తున్నాం.

గ్రామీణాభివృద్ధి శాఖ NRLM కు చెందిన NMMUను ఇంటిగ్రేటింగ్/లీడ్ సాంకేతిక సహకార సంస్థ అయిన NRLPSలో కలిపివేయడం జరిగింది. నైపుణ్యాలను ఒక ప్రత్యేక విభాగంగా ఏర్పాటు చేశారు. NMMU/NRLPS రెండింటికీ సేవలు అందిస్తోంది. 50 సంఖ్యను చేరుకోవడం, RL మరియు నైపుణ్యాలను 50 మంది ప్రొఫెషనల్స్‌తో మేనేజ్ చేసుకోవడం NRLPSలో ఒక నిరంతర పోరాటం.

నేను పని చేయాల్సిన ప్రదేశాన్ని రెండుసార్లు మార్చడం జరిగింది. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు. మళ్లీ తిరిగి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి. నేను మా అమ్మను కోల్పోయాను. తనకు క్యాన్సర్ అని బయటపడిన మూడు నెలలలోపే ఆమె మా నాన్నను ఒంటరిగా వదిలేసి కన్నుమూసింది. వీటన్నిటి నుంచి నేను సులభంగా బయటపడేలా చేసింది NRLM...

నిశబ్దంగానే అయినా – నా మీద నమ్మకం, సున్నితమైన స్ఫూర్తి వల్లే ఈ మార్పు సాధ్యపడింది. మిషన్ లీడర్‌షిప్‌లో కీలకంగా ఉండడం వల్ల CBT, NRLM, NMMU, MoRD RL టీమ్, స్కిల్స్ టీమ్. MoRD, NRMC టీమ్, CARE కేర్, ప్రపంచ బ్యాంక్ టీమ్, UNDP టీమ్, NMMUలో జాతీయ టీమ్, NIRD–NRLM సెల్స్, NROలు, SRLMలు, SRLMలలో SAPలు, రిసోర్స్ సెంటర్లు, రిసోర్స్ పర్సన్స్, రిసోర్స్ ఏజెన్సీలు, CRPలు, క్యాడర్, లీడర్లు, సంస్థలు – ఇలా వీటన్నిలో భాగంగా/సంబంధాలు కలిగి ఉండడం. వాటి సమిష్టి ప్రతిస్పందన, సహకారం ఈ మొత్తాన్ని ఏకం చేయడానికి, ముందుకు వెళ్లడానికి తోడ్పడింది.

UNDP టీమ్, BMGF-CARE టీమ్, ప్రపంచ బ్యాంక్ టీమ్ తమ తమ విధానాల్లో మేము ముందుకు వెళ్లడానికి తోడ్పడ్డాయి. NRLMలోని సహచరుల తమదైన విధానాల ద్వారా చాలా గొప్ప మార్పు సాధ్యపడింది. MoRD టీమ్ మరియు NMMU చాలా వరకు కలిసిపోయాయి. NRMC టీమ్ తమకు చేతనైనంతగా సహకరించింది.

NIRD, NRO, NRP మొదలైన వాటిలో ఉన్న NRLM సెల్స్ మా పనిని సులభతరం చేశాయి. నాయకుడు ఎలా ఒదిగి ఉండాలో, ఎలా నేర్చుకోవాలో అవి నాకు తెలియజేశాయి. అనేక SRLMలు వాటికి తెలీకుండానే మాకు దారి చూపించాయి. NRLM సిబ్బంది కాకుండా, వందకు పైగా సహచరులు తమ తమ విధానాల్లో, NRLM ఫ్రేమ్‌వర్క్‌లో నేర్చుకుంటూ, కోర్‌ను బలోపేతం చేస్తూ, కమ్యూనిటీకి ప్రయోజనకరంగా ఉంటూ ఈ కాలమంతా నాతో నడిచారు/నడుస్తున్నారు.

వారు తమ నేర్చుకున్నదానిని, తమ ఆనందాన్ని నాకు, ఒకరికొకరికి, టీమ్‌కు, మిషన్‌కు మొత్తం కమ్యూనిటీకి పంచారు. కమ్యూనిటీ లీడర్లు, క్యాడర్ తాము బాగా నేర్చుకోగలమనీ, మంచి నాయకులుగా మారగలమనీ నిరూపించు కున్నారు. అనేక రాష్ట్రాలలోని ప్రజలు మా పట్ల ఎంతో ప్రేమను చూపారు. వారి వల్లే నేను మానవమాత్రుడిగా మరింత మెరుగయ్యాను. ముక్తి, విముక్తి ఇప్పుడు నాకు తప్పక సిద్ధిస్తాయి.

ప్రస్తుతం ఒక ఉన్నత స్థితికి చేరిన ఈ ప్రయాణం చాలా అద్భుతమైనది. ఈ యాత్రలో భాగస్వాములైన వారందరికీ కృతజ్ఞతలు. ఇప్పుడు నేను ఈ యాత్రను కొనసాగించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. అయితే నేను ఉపయోగించే వాహనం, ఎంచుకున్న మార్గం వేరేది కావచ్చు.

ఇది నేను గుర్తు పట్టని వరం. నేను నాదైన మార్గంలో వెళ్లడానికి, L–డొమైన్ సేవకు ఈ అవకాశం నాకు చాలా అవసరం. ఉన్నతమైన విలువలు – విశ్వాసం, నమ్మకం, భరోసా ఇంకా నన్ను నడుపుతూనే ఉన్నాయి. నేను ఇంకా L–ప్రజాఉద్యమంలో భాగంగానే ఉంటున్నాను.

మనం మన అస్తిత్వంలో, ప్రవాహంలో, చేయడంలో, జీవితాన్ని అనుభవించడంలో, ఆస్వాదించడంలో, జీవనంలో, జీవనోపాధుల్లో, సంబంధాలలో, నాయకత్వంలో, అభ్యాసంలో, ప్రేమలో ఐక్యతను కోరుకుంటాం. మనం జీవిత స్ఫూర్తిని జీవిస్తాం, మనం గుర్తింపు, సమైక్యత, సామర్థ్యం, హక్కుల పట్ల మన సాధికారత, జీవితాలు, జీవనోపాధులు, ప్రజల స్వేచ్ఛ, ప్రత్యామ్నాయాలు పెంపొందించడానికి, ఈ సృష్టి కోసం జీవిస్తాం. ఇదే ప్రజా ఉద్యమం. ఇదే జ్ఞానయోగం.

మనం అక్కడికి చేరుకోగలమా? **ఆత్మయోగను అనుసరిస్తే అది సాధ్యమే.** మనం దీక్షాబద్ధులమైతే! మనం ఆచరిస్తూ ఉంటే! మనం విశ్వసిస్తే! మనం నమ్మితే! మనం సిద్ధంగా ఉంటే! నమ్మకం, విశ్వాసం, భరోసా మనలను ముందుకు నడిపిస్తే! మనం దాదాపు అక్కడికి చేరుకున్నామని కృష్ణుడు అంటాడు. మనం దానిని కొనసాగించాలంతే.

మా యోగ ప్రపంచంలోకి రండి. మార్పు మరియు విముక్తి కొరకు. **కృష్ణకృష్ణయోగసిద్ధి**వైపుకు. అందుకు మీరెన్నడూ చింతించరు.

**–జి. మురళీధర్** ✷




*Note: We are requesting our partners to take over bringing out 'livelihoods' in local languages, with effect from October 2016. As part of this policy, we will not be attempting to give 'Jeevanopadhulu' from October 2016 directly on our own. Kindly note.*

జీవనోపాధులు